పక్కా తెలుగు

ప్రభాత కిరణం

సత్యానికి వారధి

PRGI REGD No.: TGTEL/26/A4986

5 DOTS NETWORK

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 003 | శనివారం | 27-06-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/-

www.prabhathakiranam.com

Medchal Malkajigiri | Volume : 01 | Issue : 003 | Saturday | 26-06-2025 | Pages: 08 | Price : Rs.4/-

Circulated to Telangana | Published from Medchal Malkajgiri




పర్కా తెలుగు

ప్రభాత కిరణమ్

సత్యానికి వారధి

PRGI REGD No.: TGTEL/26/A4986

5 DOTS NETWORK

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 003 | శనివారం | 27-06-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/-

www.prabhathakiranam.com

Medchal Malkajigiri | Volume : 01 | Issue : 003 | Saturday | 26-06-2025 | Pages: 08 | Price : Rs.4/-

Circulated to Telangana | Published from Medchal Malkajgiri

# ఎవడబ్బా సొమ్మనీ.. బ

## దోచుకుంటిరో.. రామచంద్రా

**అయోధ్యలో వండర్ | వందల కోట్లకు టెండర్ | రాముడి సొమ్ము | విరాళాల పేరుతో వమ్ము**

» రామాలయంలో భారీ చోరీ బట్టబయలు
» హుండీల దోపిడీ.. సీసీటీవీకి ముసుగు
» అనుమానంతో మొదలైన దర్యాప్తు

అయోధ్య రామాలయంలో భక్తులు సమర్పించిన కానుకల దోపిడీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికలో హుండీల నుంచి నగదు ఎలా మాయమైందో వివరాలు వెల్లడయ్యాయి. రోజూ బ్యాంకులకు జమ చేస్తున్న నగదు లెక్కల్లో తేడాలు కనిపించడంతో ఆలయ ట్రస్ట్ అప్రమత్తమైంది. సాధారణంగా ఒక్కో హుండీలో రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు నగదు ఉండేది. కొన్ని వారాలుగా రూ.500 నోట్ల కట్టల్లో లోటు కనిపించడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.

**• రహస్య కెమెరాలతో బయటపడిన నిజం**

అనుమానాలు పెరగడంతో నగదు లెక్కించే గదిలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వరుసగా జరిగిన చోరీలు బయటపడ్డాయి. ఒక ఉద్యోగి సీసీటీవీ కెమెరా ముందు నిలబడి దృశ్యాలను అడ్డుకునేవాడు. అదే సమయంలో మరో వ్యక్తి నగదు కట్టల నుంచి డబ్బు తీసి తన దుస్తుల్లో దాచుకునేవాడని దర్యాప్తులో తేలింది. ఈ విధానం పలుమార్లు అమలు చేసినట్లు వీడియోల్లో నమోదైంది.

**• నోట్ల కట్టల్లో మరో మోసం**

దర్యాప్తులో మరో కీలక పద్ధతి కూడా వెలుగులోకి వచ్చింది. నగదు కట్టలు సిద్ధం చేసే సమయంలో ఒక్కో కట్టలో అదనపు నోట్లు పెట్టేవారని అధికారులు గుర్తించారు. లెక్కింపు సమయంలో కట్టల సంఖ్య మాత్రమే పరిశీలించి వౌచర్ సిద్ధం చేసేవారు. తర్వాత బ్యాంకుకు తరలించే ముందు అదనపు నోట్లు తీసివేసేవారు. దీంతో వౌచర్ లెక్కలు సరిపోతున్నట్లు కనిపించినా అసలు నగదు మాత్రం దారి మళ్లేదని నివేదిక పేర్కొంది.

**రామ.. రామ.. ఎంత పనిచేశారు!**

భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడి సన్నిధిలోనే ఇలాంటి దారుణం జరిగిందన్న వార్త దేశవ్యాప్తంగా కోట్లాది హిందువుల మనసులను కలచివేస్తోంది. అయోధ్య అంటే కేవలం ఒక నగరం కాదు.. శ్రీరాముడి జన్మస్థలంగా కోట్లాది మంది విశ్వసించే పవిత్ర క్షేత్రం. శతాబ్దాల నిరీక్షణ తర్వాత అక్కడ భవ్య రామాలయం నిర్మాణం పూర్తవడంతో హిందూ సమాజం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. తమ విశ్వాసానికి గుర్తుగా భక్తులు సమర్పించిన ప్రతి రూపాయి, ప్రతి బంగారు ఆభరణం దేవుడికి సమర్పించిన పవిత్ర కానుకగానే భావించారు. అలాంటి హుండీలకే కన్నం వేసి, భక్తుల నమ్మకాన్ని దోచుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. ఇది కేవలం డబ్బు చోరీ కాదు.. కోట్లాది మంది భక్తుల విశ్వాసంపై పడిన గట్టి దెబ్బగా మారింది. పవిత్ర ఆలయంలోనే ఇలాంటి దురాగతం వెలుగులోకి రావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఈ ఘటన వెనుక అసలు నిజం ఏమిటి? ఎవరు ఈ దోపిడీకి పాల్పడ్డారు? ఇప్పుడు అదే ప్రశ్న అందరిలో వినిపిస్తోంది.



**అయోధ్య నిధుల గోల్‌మాల్ ఆరోపణలు**

జవాబు చెప్పాలన్న కాంగ్రెస్ ఎంపీ

200 కోట్లపై సమాధానం ఇవ్వాలని డిమాండ్

వివరాలు6లో..

**ట్రస్ట్ కీలక నేత రాజీనామా**

◆ నైతిక బాధ్యతతో తప్పుకున్న నేతలు
◆ విరాళాల వివాదంతో కీలక పరిణామం

**నిందితులకు వదలబోనన్న యోగి**

◆ దోషులపై కఠిన చర్యలు ఖాయం
◆ సిట్ నివేదిక ఆధారంగా చర్యలు

## డ్రగ్స్‌పై యుద్ధమే లక్ష్యం..
## డ్రగ్ ఫ్రీ తెలంగాణకు పిలుపు

»గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం పిలుపు
»ఒక్కసారి అలవాటు.. జీవితం చీకటే: రామ్ పోతినేని

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. యువతలో మంచి ఆలోచనలు, విలువలు పెంపొందితే డ్రగ్స్‌కు అవకాశం ఉండదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఈ దిశగా బాధ్యత తీసుకోవాలని కోరారు.

**వ్యక్తిని మాత్రమే కాదు సమాజాన్ని దెబ్బతీస్తాయి**

డ్రగ్స్ ఒక్క వ్యక్తి జీవితాన్నే కాదు కుటుంబాలను కూడా నాశనం చేస్తాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. మాదకద్రవ్యాల వల్ల సమాజంలో నేరాలు పెరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతలపై కూడా దీని ప్రభావం కనిపిస్తుందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రజల్లో అవగాహన, అప్రమత్తత, సామాజిక బాధ్యత చాలా అవసరమని స్పష్టం చేశారు.

**గవర్నర్ పిలుపు**

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్ల కూడా ప్రజలకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా డ్రగ్ ఫ్రీ సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. (3లో..)

## సూర్యభాయ్ అరెస్ట్

**చౌక బంగారం పేరుతో మోసం**

**గోల్డ్ మ్యాన్' మోసం బట్టబయలు**

హైదరాబాద్‌లో 'గోల్డ్ మ్యాన్'గా పేరుపొందిన సూర్యభాయ్‌పై భారీ మోసం కేసు నమోదైంది. మార్కెట్ ధరకంటే తక్కువకు స్వచ్ఛమైన విదేశీ బంగారం ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి సూర్యభాయ్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసుపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (వివరాలు 3లో..)

## పాస్‌పోర్ట్‌పై కొత్త చర్చ

**సర్ ప్రక్రియపై క్లారిటీ**

పాస్‌పోర్ట్‌కు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్

◆ పౌరసత్వంపై థరూర్ ప్రశ్నలు
◆ కేంద్ర వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్

పాస్‌పోర్ట్ పౌరసత్వాన్ని నిర్ధారించే పత్రం కాదని కేంద్ర విదేశాంగ శాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. ఈ అంశంపై కేంద్రం అనుసరిస్తున్న విధానం ప్రజల్లో అయోమయాన్ని పెంచుతోందని విమర్శించారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి ఆధారం కాదని, ఆధార్ కూడా పౌరసత్వాన్ని నిరూపించదని చెబితే సాధారణ భారతీయుడు తన పౌరసత్వాన్ని ఎలా రుజువు చేసుకోవాలని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పష్టమైన చట్టపరమైన పరిష్కారం అవసరమని అభిప్రాయపడ్డారు. (వివరాలు 3లో..)

## 420 హామీలతో కాంగ్రెస్ మోసం

» కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకుందాం
» కాంగ్రెస్ హామీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి ఓట్లు పొందిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచారని ఆరోపించారు. (వివరాలు 6లో..)

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించండి

**కాలేజీల అక్రమాలపైనా చర్యలు తీసుకోండి**

**ఫీ రీయింబర్స్‌మెంట్‌తో సరిపోదు**

**రేవంత్ సర్కారుకు విజయశాంతి సూచనలు**

తెలంగాణలో ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు చేశారు. హైకోర్టు మధ్యంతర ఆదేశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆమె కోరారు. (వివరాలు 6లో..)

## రేవంత్ సర్కారు కీలక నిర్ణయం

**సీఎస్‌గా సంజయ్ జాజుకు బాధ్యతలు**

**ఎందుకు సంజయ్ జాజుకే అవకాశం?**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీకాలం జూన్ 30తో ముగియనుంది. (వివరాలు 3లో..)

## ఎవరు ఇన్.. ఎవరు ఔట్?

**జూన్ 28–29పై ఉత్కంఠ**

**మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?**

**కేబినెట్ మార్పులపై జోరుగా ప్రచారం**

కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులు జరగనున్నాయనే ప్రచారం దేశ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూన్ 28 లేదా 29న ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. అయినప్పటికీ ఢిల్లీలో జరుగుతున్న వరుస రాజకీయ సమావేశాలు ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తున్నాయి. (వివరాలు 3లో..)

## సీఎంవోలో కీలక మార్పులు

◆ 13 మంది ఐపీఎస్‌ల బదిలీ
◆ పరిపాలనలో కీలక మార్పులు

తెలంగాణ ప్రభుత్వం పరిపాలనను మరింత సమర్థవంతంగా నడిపించే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుల్లో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు పలు కీలక శాఖల్లో కొత్త నియామకాలు జరిగాయి. (3లో..)

## హైదరాబాద్‌కు మరో గ్లోబల్ గుర్తింపు

**డిజిటల్ రంగంలో తెలంగాణ దూకుడు**

**దేశంలోనే తొలి డేటా సెంటర్ సిటీ**

సాంకేతిక రంగంలో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన హైదరాబాద్ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు వేదిక కానుంది. దేశంలోనే తొలిసారిగా డేటా సెంటర్ల కోసం ప్రత్యేక నగరాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామం సమీపంలో సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. (వివరాలు 3లో..)

# ఎవరు ఇన్.. ఎవరు ఔట్?

## జూన్ 28-29పై ఉత్కంఠ

- మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?
- కేబినెట్ మార్పులపై జోరుగా ప్రచారం

కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులు జరగనున్నాయనే ప్రచారం దేశ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూన్ 28 లేదా 29న ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. అయినప్పటికీ ఢిల్లీలో జరుగుతున్న వరుస రాజకీయ సమావేశాలు ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తున్నాయి.

### కీలక శాఖల్లో మార్పుల ఊహాగానాలు

నీట్ ప్రశ్నాపత్రం లీక్ వివాదం తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతలు మారే అవకాశం ఉందనే ప్రచారం కొనసాగుతోంది. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి కూడా మంత్రివర్గం నుంచి తప్పుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కొత్త శాఖ అప్పగించే అవకాశముందని కూడా ప్రచారం జరుగుతోంది. విద్యా శాఖ లేదా మానవ వనరుల అభివృద్ధి శాఖ బాధ్యతలు ఆమెకు ఇవ్వొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

### కొత్త ముఖాలకు అవకాశం?

ఈసారి మంత్రివర్గంలో కొత్త నాయకులకు అవకాశం దక్కవచ్చనే అంచనాలు ఉన్నాయి. మాజీ ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేకు కూడా అవకాశం లభించవచ్చని చర్చ జరుగుతోంది. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మళ్లీ మంత్రివర్గంలోకి రావచ్చని సమాచారం. మీరట్ ఎంపీ అరుణ్ గోవిల్, విష్ణుదత్ శర్మ, జనార్దన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి.

### మిత్రపక్షాలకు ప్రాధాన్యం పెరిగేనా?

ఎన్‌డీఏలోని మిత్రపక్షాలకు మరింత ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ కేంద్ర మంత్రివర్గంలో చేరవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. పంజాబ్‌కు మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కూడా చర్చలు జరుగుతున్నాయని సమాచారం. రాఘవ్ చద్దా, అశోక్ మిత్తల్, తరుణ్ చుగ్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

### ఎన్నికల వ్యూహంలో భాగమేనా?

ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేపట్టే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని రాష్ట్రాలకు మంత్రివర్గంలో ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా రాజకీయంగా బలమైన సందేశం ఇవ్వాలని బీజేపీ భావిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు మంత్రులను పార్టీ సంస్థాగత బాధ్యతలకు పంపే అవకాశాలపై కూడా చర్చ సాగుతోంది.

### అధికారిక ప్రకటనపై అందరి దృష్టి

కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా తర్వాత కేబినెట్ మార్పుల ప్రచారం మరింత వేగం అందుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఇటీవల కలవడం కూడా ఈ ఊహాగానాలకు కారణమైంది. అయితే ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లు, శాఖల మార్పులు, కొత్త నియామకాలన్నీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మాత్రమే. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే అసలు చిత్రంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# డ్రగ్స్‌పై యుద్ధమే లక్ష్యం

## డ్రగ్ ఫ్రీ తెలంగాణకు పిలుపు

(మొదటి పేజీ తరువాయి..)

డ్రగ్స్ బారిన పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థులు, యువతకు సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగిల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న ఈగిల్ ఫోర్స్‌కు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. నిధుల విషయంలో ఎలాంటి కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఎంత కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినా వెనుకాడబోమని స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో సినీ పరిశ్రమకు చెందిన హీరోలు, హీరోయిన్లు, ఇతర కళాకారులు చురుకుగా పాల్గొనాలని భట్టి కోరారు. ప్రముఖులు ఇచ్చే సందేశం ప్రజల్లో బలమైన ప్రభావం చూపుతుందని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ డ్రగ్స్ నిర్మూలన ఉద్యమానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.

### డీజీపీ సందేశం

రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్ కూడా డ్రగ్స్ నిర్మూలనపై స్పష్టమైన సందేశం ఇచ్చారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తులపై మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం, డ్రగ్స్‌కు దూరంగా ఉండే జీవన విధానాన్ని ప్రోత్సహించడం అత్యంత అవసరమని తెలిపారు. భద్రమైన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనను కేవలం పోలీసుల బాధ్యతగా చూడకూడదని డీజీపీ స్పష్టం చేశారు. ఇది మొత్తం సమాజం కలిసి ముందుకు తీసుకెళ్లాల్సిన ఉద్యమమని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

### ఒక్కసారి అలవాటు.. జీవితం చీకటే: హీరో రామ్

హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ దినోత్సవ కార్యక్రమంలో హీరో రామ్ పోతినేని యువతకు కీలక సందేశం ఇచ్చారు. డ్రగ్స్ అనేది ఒక ఊబిలాంటిదని, ఒక్కసారి దానికి బానిసైతే ఆ వ్యసనం నుంచి బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. క్షణికానందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తే ఎలాంటి భయం లేకుండా ముఖం మీదే "నో" చెప్పాలని యువతకు పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌కు మరో గ్లోబల్ గుర్తింపు

- డిజిటల్ రంగంలో తెలంగాణ దూకుడు
- దేశంలోనే తొలి డేటా సెంటర్ సిటీ

సాంకేతిక రంగంలో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన హైదరాబాద్ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు వేదిక కానుంది. దేశంలోనే తొలిసారిగా డేటా సెంటర్ల కోసం ప్రత్యేక నగరాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామం సమీపంలో సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నగరాన్ని రూపుదిద్దనున్నారు.

### అత్యాధునిక మౌలిక వసతులు

ఈ ప్రాజెక్టు సాధారణ ఐటీ పార్క్‌లా కాకుండా పూర్తిస్థాయి డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌గా రూపొందనుంది. వేలాది హైఎండ్ సర్వర్లు పనిచేసేలా శక్తివంతమైన విద్యుత్ వ్యవస్థలు, శీతలీకరణ సదుపాయాలు, హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాకప్ పవర్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ విస్తరణకు కూడా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

### ప్లగ్ అండ్ ప్లే విధానంలో సౌకర్యాలు

డేటా సెంటర్ సంస్థలు వేగంగా కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రభుత్వం ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాలు సిద్ధం చేయనుంది. విద్యుత్, నీరు, హైస్పీడ్ ఇంటర్నెట్, భద్రతా వ్యవస్థలు ఒకే ప్రాంగణంలో అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందుతోంది. దీంతో కంపెనీలు ప్రత్యేకంగా మౌలిక సదుపాయాల కోసం సమయం వృథా చేయాల్సిన అవసరం ఉండదు. తక్కువ సమయంలోనే తమ సర్వర్లను ఏర్పాటు చేసుకునే అవకాశం లభిస్తుంది.

### నీటి పునర్వినియోగానికి ప్రాధాన్యం

డేటా సెంటర్లలో సర్వర్లను నిరంతరం చల్లగా ఉంచేందుకు భారీగా నీరు అవసరమవుతుంది. తాగునీటి వినియోగం తగ్గించేందుకు శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ వాటర్ బోర్డు పరిధిలోని 41 శుద్ధి కేంద్రాల నుంచి శుద్ధి చేసిన నీటిని ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా ఈ డేటా సెంటర్ నగరానికి సరఫరా చేసే ప్రణాళిక సిద్ధమవుతోంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నారు.

# రేవంత్ సర్కారు కీలక నిర్ణయం

- సీఎస్‌గా సంజయ్ జాజుకు బాధ్యతలు
- ఎందుకు సంజయ్ జాజుకే అవకాశం?

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీకాలం జూన్ 30తో ముగియనుంది. అదే రోజు సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత పరిపాలనా పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర సర్వీసుల నుంచి మాతృ కేడర్‌కు రిలీవ్ చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### సుదీర్ఘ పరిపాలనా అనుభవం

1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన సంజయ్ జాజుకు రాష్ట్ర పరిపాలనతో పాటు కేంద్రంలోనూ విశేష అనుభవం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ శాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రజలకు ఉపయోగపడే డిజిటల్ సేవలకు రూపకల్పన చేశారు. మీ సేవ, మున్సిపల్ సేవల విస్తరణలో ఆయన కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, తెలంగాణ భవన్ ప్రతినిధిగా కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు.

### కేంద్రంలో కీలక బాధ్యతలు

గత 13 సంవత్సరాలుగా సంజయ్ జాజు కేంద్ర ప్రభుత్వంలో డెప్యుటేషన్‌పై పనిచేశారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ కార్యదర్శిగా, సమాచార ప్రసారాల శాఖ కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ డిజిటల్ విధానాలు, రక్షణ రంగానికి సంబంధించిన కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యమయ్యారు. తెలంగాణకు తిరిగి రాకముందు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఢిల్లీలోని వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

### సంజయ్ జాజుకే ఎందుకు?

సీఎస్ నియామకంలో పలువురు సీనియర్ అధికారుల పేర్లు వినిపించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరకు సంజయ్ జాజుపైనే విశ్వాసం ఉంచారు. ఆయనకు ఉన్న వివాదరహిత సేవా చరిత్ర, సమర్థత, డిజిటల్ పరిపాలనపై పట్టు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణలు వేగవంతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి సంజయ్ జాజు అనుభవం ఉపయోగపడుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

### ముందున్న సవాళ్లు

కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే సంజయ్ జాజుకు పలు కీలక సవాళ్లు ఎదురుకానున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో పరిపాలనా యంత్రాంగాన్ని సమర్థంగా నడిపించాల్సి ఉంటుంది. కేంద్ర నిధుల సాధన, రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంలో కూడా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

### అందరి దృష్టి కొత్త సీఎస్‌పైనే

ఐటీ రంగంలో దూరదృష్టి కలిగిన అధికారిగా, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చే పరిపాలకుడిగా సంజయ్ జాజుకు మంచి గుర్తింపు ఉంది. దాదాపు 13 సంవత్సరాల తర్వాత తెలంగాణకు తిరిగి వస్తున్న ఆయన నాయకత్వంలో రాష్ట్ర పరిపాలన ఏ దిశగా సాగుతుందనే అంశంపై అధికార వర్గాలు, ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది. రాబోయే రోజుల్లో తెలంగాణ పరిపాలనలో కొత్త మార్పులకు ఆయన నాయకత్వం ఎంతవరకు దోహదపడుతుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# సీఎంవోలో కీలక మార్పులు

- 13 మంది ఐఏఎస్‌ల బదిలీ
- పరిపాలనలో కీలక మార్పులు

తెలంగాణ ప్రభుత్వం పరిపాలనను మరింత సమర్థవంతంగా నడిపించే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుల్లో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు పలు కీలక శాఖల్లో కొత్త నియామకాలు జరిగాయి. రాష్ట్ర పాలనా వ్యవస్థలో సమన్వయాన్ని పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

### సీఎంవోలో కొత్త బాధ్యతలు

తాజా బదిలీల్లో భాగంగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఇప్పటి వరకు సీఎంవోలో విధులు నిర్వహించిన అజిత్ రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి ఇన్వెస్ట్ తెలంగాణ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు. జీవీడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మార్పులు ప్రభుత్వ పరిపాలనలో కీలకంగా మారనున్నాయి.

### పలు శాఖలకు కొత్త అధికారులు

విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్ నియమితులయ్యారు. ఆమెకు దేవాదాయ శాఖ అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. గనుల శాఖకు రఘునందన్ రావుకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. చేనేత, హస్తకళల శాఖలో సవ్యసాచి ఘోష్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. అదే శాఖ జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు.

### మరిన్ని కీలక నియామకాలు

హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళ బాధ్యతలు చేపట్టనున్నారు. తెలంగాణ రెడ్‌కో చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ నియమితులయ్యారు. ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా టి. వెంకన్న నియమితులయ్యారు. రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కె. విద్యాసాగర్‌కు అవకాశం కల్పించారు.

### రామకృష్ణారావుకు కొత్త బాధ్యత

జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావుకు కూడా ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రికి సలహాదారుగా, ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న అనుభవాన్ని ప్రభుత్వానికి ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

### వేగం పెంచడమే లక్ష్యం

తాజా బదిలీల ద్వారా పరిపాలనలో మరింత చురుకుదనం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. కీలక శాఖల్లో అనుభవజ్ఞులైన అధికారులను నియమించడం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాల అమలు వేగవంతం కానుందని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ మార్పులు పరిపాలనపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్న అంశంపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# పాస్‌పోర్ట్‌పై కొత్త చర్చ

- పౌరసత్వంపై థరూర్ ప్రశ్నలు
- కేంద్ర వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్

పాస్‌పోర్ట్ పౌరసత్వాన్ని నిర్ధారించే పత్రం కాదని కేంద్ర విదేశాంగ శాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. ఈ అంశంపై కేంద్రం అనుసరిస్తున్న విధానం ప్రజల్లో అయోమయాన్ని పెంచుతోందని విమర్శించారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి ఆధారం కాదని, ఆధార్ కూడా పౌరసత్వాన్ని నిరూపించదని చెబితే సాధారణ భారతీయుడు తన పౌరసత్వాన్ని ఎలా రుజువు చేసుకోవాలని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పష్టమైన చట్టపరమైన పరిష్కారం అవసరమని అభిప్రాయపడ్డారు.

### చట్టాల్లో మార్పులు చేయాలని సూచన

ప్రస్తుతం ఉన్న సందిగ్ధ పరిస్థితిని తొలగించేందుకు చట్టాల్లో సవరణలు చేయాలని శశి థరూర్ సూచించారు. ప్రభుత్వం రద్దు చేయనంత వరకు చెల్లుబాటులో ఉండే భారత పాస్‌పోర్ట్ లేదా సాధారణ ఆధార్ కార్డును పౌరసత్వానికి అధికారిక ధ్రువీకరణ పత్రంగా గుర్తించాలని ప్రతిపాదించారు. దీంతో ప్రజలకు స్పష్టత రావడంతో పాటు పరిపాలనా ప్రక్రియలు కూడా సులభతరం అవుతాయని చెప్పారు.

### ప్రత్యేక ఆధార్ కార్డుల ప్రతిపాదన

భారతీయ పౌరులు, పౌరులు కాని వ్యక్తులను స్పష్టంగా గుర్తించే విధంగా ప్రత్యేక రంగు లేదా ప్రత్యేక గుర్తింపుతో ఆధార్ కార్డులను జారీ చేయాలని థరూర్ సూచించారు. ఈ విధానాన్ని అమలు చేస్తే గుర్తింపు ప్రక్రియలో అనవసర వివాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఎన్నికల జాబితా సవరణలు వంటి ప్రక్రియలు కూడా మరింత పారదర్శకంగా సాగుతాయని అభిప్రాయపడ్డారు.

### కేంద్రం ఏమి చెప్పింది?

విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా విదేశీ ప్రయాణానికి ఉపయోగించే పత్రం మాత్రమేనని స్పష్టం చేసింది. పాస్‌పోర్ట్ చట్టం-1967లోని నిబంధనల ప్రకారం అది పౌరసత్వానికి తుది ఆధారం కాదని తెలిపింది. అవసరమైతే భారత పౌరుడు కాని వ్యక్తికీ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రయాణ పత్రం లేదా పాస్‌పోర్ట్ జారీ చేసే అవకాశం చట్టంలో ఉందని వివరించింది.

### న్యాయస్థాన తీర్పుల ప్రస్తావన

కేంద్ర ప్రభుత్వం 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ప్రస్తావించింది. కేవలం పాస్‌పోర్ట్ కలిగి ఉండటం వల్ల మాత్రమే ఒక వ్యక్తిని భారత పౌరుడిగా నిర్ధారించలేమని హైకోర్టు అప్పుడే స్పష్టం చేసిందని తెలిపింది. అలాగే ఆధార్ కూడా వ్యక్తి గుర్తింపు, నివాసానికి సంబంధించిన పత్రమేనని సుప్రీంకోర్టు గతంలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.

### కొనసాగుతున్న చర్చ

కేంద్ర వివరణ, శశి థరూర్ ప్రతిపాదనలతో పాస్‌పోర్ట్, ఆధార్, పౌరసత్వ ధ్రువీకరణ అంశం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించేలా స్పష్టమైన చట్టపరమైన విధానం తీసుకురావాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సర్ ప్రక్రియపై క్లారిటీ

- పాస్‌పోర్ట్‌కు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్

తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక స్పష్టత ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి లేదా వివరాలు సవరించుకోవడానికి అనుమతించే 12 ధృవీకరణ పత్రాల్లో పాస్‌పోర్ట్ కూడా చెల్లుబాటు అయ్యే పత్రమేనని ప్రకటించింది. దీంతో పాస్‌పోర్ట్ వినియోగంపై నెలకొన్న సందేహాలకు ఎన్నికల సంఘం తెరదించింది.

### సందేహాలకు కారణమైన ప్రకటన

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ప్రస్తావిస్తూ పాస్‌పోర్ట్ అనేది ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ప్రత్యక్ష ధ్రువీకరణ కాదని పేర్కొనడంతో సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. పాస్‌పోర్ట్ ఉన్నా ఓటరుగా నమోదు కావచ్చా లేదా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం తాజా వివరణ విడుదల చేసింది.

### పాస్‌పోర్ట్‌కు మారని గుర్తింపు

ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం ఓటరుగా నమోదు కావాలంటే భారతీయ పౌరుడై ఉండటం, నిర్దేశిత వయసు కలిగి ఉండటం తప్పనిసరి. ఈ అర్హతలను పరిశీలించే క్రమంలో అవసరమైన పత్రాల్లో పాస్‌పోర్ట్ ఒకటిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ ఒక వ్యక్తి గుర్తింపు, నివాస వివరాలను నిర్ధారించే ముఖ్యమైన పత్రంగా ఇప్పటికీ చెల్లుబాటులోనే ఉందని వెల్లడించారు.

### గతంలోనూ ఇదే విధానం

బిహార్, అసోం రాష్ట్రాల్లో గతంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణల సమయంలో కూడా పాస్‌పోర్ట్‌ను చెల్లుబాటు అయ్యే పత్రంగానే పరిగణించినట్లు అధికారులు గుర్తు చేశారు. గత పన్నెండేళ్లుగా ఈ విధానంలో ఎలాంటి మార్పు జరగలేదని పేర్కొన్నారు. అంటే పాస్‌పోర్ట్ ఆధారంగా ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న పద్ధతిలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### ఇతర పత్రాలకు కూడా అవకాశం

ఓటరు నమోదు సమయంలో పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ సహా మరో పలు ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. దరఖాస్తుదారు సమర్పించిన పత్రాలను సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలిస్తారని వివరించారు.

### ప్రజలకు ఊరటనిచ్చిన స్పష్టత

పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం కేంద్ర ప్రభుత్వం గానీ, ఎన్నికల సంఘం గానీ తీసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ సమర్పించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించాల్సిందేనని తెలిపారు. దీంతో కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి, వివరాలు సవరించుకునే వారికి ఎన్నికల సంఘం ఇచ్చిన తాజా వివరణ ఊరటనిచ్చే అంశంగా మారింది.

# సూర్యభాయ్ అరెస్ట్

- చౌక బంగారం పేరుతో మోసం
- గోల్డ్ మ్యాన్' మోసం బట్టబయలు

హైదరాబాద్‌లో 'గోల్డ్ మ్యాన్'గా పేరుపొందిన సూర్యభాయ్‌పై భారీ మోసం కేసు నమోదైంది. మార్కెట్ ధర కంటే తక్కువకు స్వచ్ఛమైన విదేశీ బంగారం ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి సూర్యభాయ్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసుపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### పెద్దల పేర్లు చెప్పి నమ్మించినట్లు ఆరోపణలు

తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడినని, ఉన్నత పోలీసు అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పి బాధితుల విశ్వాసాన్ని పొందినట్లు పోలీసులు తెలిపారు. విదేశాల నుంచి బంగారం తక్కువ ధరకే తెప్పిస్తానని హామీ ఇచ్చి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. నెలలు గడిచినా బంగారం ఇవ్వకపోవడంతో బాధితులు డబ్

ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి
4
GENERAL NEWS
శనివారం 27 జూన్ 2026
www.prabhathakiranam.com

# అయోధ్య విరాళాల కేసులో కీలక మలుపు

## ట్రస్ట్ ప్రధాన కార్యదర్శుల రాజీనామా



అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ దర్యాప్తు అనంతరం కేసు నమోదు కావడంతో రామమందిర తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేసినట్లు సమాచారం. విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికే కేసులో ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. నిందితులపై అవినీతి నిరోధక చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దర్యాప్తును వేగంగా పూర్తి చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. విరాళాల లెక్కింపు, నగదు నిర్వహణలో పాల్గొన్న సిబ్బంది పాత్రపై కూడా అధికారులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

# రామాలయ విరాళాల కేసులో అరెస్టులు

## ఎనిమిది మందిపై పోలీసుల చర్య

అయోధ్య శ్రీరామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై పోలీసులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు కృష్ణ మోహన్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు చేపట్టారు. అరెస్టైన వారిలో ఆలయ విరాళాల లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న సిబ్బందితో పాటు ట్రస్టు జనరల్ సెక్రటరీ చంపత్‌రాయ్ డ్రైవర్ కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సిట్ ప్రాథమిక నివేదిక ఆధారంగా విచారణను వేగవంతం చేశారు. మరోవైపు దర్యాప్తు తీరుపై అయోధ్య పూజారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులెవ్వరైనా చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలని, కేసు దర్యాప్తును పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు.

»టెన్షన్ రాజకీయం... అదే తాడిపత్రి నైజం

» ప్రమాదపు లెక్కలు... స్థానికులకు ఎక్కిళ్ళు

» "నాన్నా... ఈరోజు స్కూల్‌కు వెళ్లొద్దని ఎందుకు చెప్పారు?"

తాడిపత్రి పేరు వినగానే చాలామందికి ముందుగా గుర్తుకు వచ్చేది అభివృద్ధి కాదు... రాజకీయ ఉద్రిక్తత. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో నియోజకవర్గాల్లో తీవ్రమైన రాజకీయ పోటీ కనిపించినా, ఎన్నికలు ముగిశాక పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటాయి. కానీ తాడిపత్రిలో మాత్రం రాజకీయ పోరు ఎన్నికలతో ముగియదనే అభిప్రాయం బలంగా వినిపిస్తుంది. అధికారాలు మారినా ఆరోపణలు మారవు. నాయకులు మారినా ఆధిపత్య పోరు ఆగదు. ప్రతి రాజకీయ పరిణామం భారీ పోలీసు బందోబస్తుకు, ఉద్రిక్త వాతావరణానికి దారితీస్తోంది. ఫలితంగా సాధారణ ప్రజల దైనందిన జీవితం పదేపదే ప్రభావితమవుతోంది. రాష్ట్రంలోనే ఈ ఒక్క నియోజకవర్గంలో ఎందుకింత తీవ్ర రాజకీయ వాతావరణం కొనసాగుతోంది? ప్రజాస్వామ్య పోటీ ప్రతీకార రాజకీయాలుగా ఎందుకు మారుతోంది? నాయకుల మధ్య విభేదాల భారం ప్రజలే ఎందుకు మోయాల్సి వస్తోంది? అభివృద్ధి, ఉపాధి, విద్య, సాగునీటి వంటి అంశాల కంటే రాజకీయ ఆధిపత్యమే ఎందుకు ప్రధాన చర్చగా మారింది? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికే ప్రయత్నమే తాడిపత్రి రాజకీయాల అసలు కథ.

# ఫీజుల నియంత్రణపై సమీక్ష

• అధిక ఫీజులపై ప్రభుత్వ దృష్టి • ప్రైవేట్ పాఠశాలలకు సర్కార్ వార్నింగ్

• నియంత్రణకు అధ్యయనం చేయాలన్న లోకేశ్

వివరాలు5లో..

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించే దిశగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపైకూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

### • నైపుణ్య పోర్టల్‌కు తుది రూపం

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే లక్ష్యంతో రూపొందిస్తున్న నైపుణ్య పోర్టల్‌ను జూలైలో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని లోకేశ్ సూచించారు. పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి అభ్యర్థికి ఆన్‌లైన్ స్కిల్ కార్డు జారీ చేయాలని చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని నైపుణ్య విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసేలా చట్టాన్నిదేశానికి ఆదర్శంగా రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యతో పాటు ఉపాధికి అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

**ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి ఏడాది పెరుగుతున్న ఫీజులు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశను కొందరు విద్యాసంస్థలు భారీ ఫీజులతో పరీక్షిస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా పేర్లతో లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించింది. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేలా సమగ్ర విధానాన్ని రూపొందించాలని సూచించారు.**

# పక్కా ప్రణాళికతో హత్య?

• తండ్రి సంచలన ఆరోపణలు

• రాధా గాయత్రి కేసులో సంచలన మలుపు

విశాఖకు చెందిన టెకీ రాధా గాయత్రి అనుమానాస్పద మృతి కేసు కొత్త మలుపు తిరిగింది. తన కుమార్తెను ముందస్తు ప్రణాళిక ప్రకారమే హత్య చేశారని ఆమె తండ్రి సుధాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. చంపాలనే ఉద్దేశంతోనే అల్లుడు శ్రీచరణ్ రాధా గాయత్రిని ముస్సోరీకి తీసుకెళ్లాడని మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటలకు ఆమె మరణించినట్లు చెప్పి, రెండు గంటల తర్వాత తనకు ఫోన్ చేశాడని తెలిపారు. అప్పటికే పలువురితో సంప్రదింపులు జరిపినట్లు అనుమానం వ్యక్తం చేశారు. (వివరాలు 7లో..)

# తిరుపతికి రెండు బుల్లెట్ రైళ్లు

## దక్షిణ భారత హైస్పీడ్ హబ్‌గా ఏపీ • హైస్పీడ్ రైలు మ్యాప్‌లో కీలక స్థానం

దేశంలోని ప్రతిష్టాత్మక హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల్లో ఆంధ్రప్రదేశ్ కీలక కేంద్రంగా మారే దిశగా అడుగులు పడుతున్నాయి. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను అమరావతి మీదుగా నిర్మించాలన్న రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాథమికంగా సానుకూల స్పందన తెలిపింది. అదే సమయంలో చెన్నై-బెంగళూరు కారిడార్‌లోని చిత్తూరును తిరుపతితో అనుసంధానించే ప్రత్యేక బుల్లెట్ రైలు

లింక్ కారిడార్‌కు కూడా ప్రాథమిక అంగీకారం లభించింది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే తిరుపతి రెండు బుల్లెట్ రైలు మార్గాలతో అనుసంధానమయ్యే నగరంగా గుర్తింపు పొందనుంది. (5లో..)

# కొత్త యుగానికి నాంది

◆అమరావతికి డ్రోన్ విప్లవం

◆భారీ డెలివరీ నెట్‌వర్క్‌కు శ్రీకారం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్ ఏర్పాటు దిశగా కీలక అడుగు పడింది. వేగవంతమైన రవాణా, ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ లక్ష్యంగా ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ముందుకు సాగుతోంది. డ్రోన్ సాంకేతికతను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎయిర్‌బౌండ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు అమరావతిని దేశంలోనే ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాన్ని కల్పించనుంది.

### • ఢిల్లీ వేదికగా ఒప్పందం

న్యూఢిల్లీలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. (వివరాలు 5లో..)

# ఇమామ్ హుస్సేన్ త్యాగం

◆ సత్యానికి శాశ్వత స్ఫూర్తి

◆ ప్రధాని మోదీ మొహర్రం సందేశం

మొహర్రం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరించారు. సత్యం, న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఇప్పటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ధైర్యం, అచంచల సంకల్పానికి ఇమామ్ హుస్సేన్ జీవితం శాశ్వత చిహ్నమని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సందేశం విడుదల చేశారు. సత్యం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలనే విలువలను ఆయన జీవితం గుర్తు చేస్తుందని ప్రధాని తెలిపారు. (వివరాలు 5లో..)

# మరణాలు లక్షపైనేనా..!?

## వెనెజువెలాలో భూకంప బీభత్సం • పెరుగుతున్న మృతుల సంఖ్య

దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాలు దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి. సెకన్ల వ్యవధిలో వచ్చిన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా భారీ విధ్వంసం చోటుచేసుకుంది. వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా వివరాల ప్రకారం ఇప్పటివరకు 235 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 4,300 మంది గాయపడ్డారు. శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకుపోయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

### 40 వేల మంది ఆచూకీ గల్లంతు

భూకంపం తర్వాత దాదాపు 40 వేల మంది ఆచూకీ ఇంకా లభించలేదు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. (వివరాలు 7లో..)

# జన్మభూమిపై మమకారం

## ఇక్కడే పుట్టా.. ఇక్కడే కన్నుమూస్తా..!

94 ఏళ్ల వృద్ధురాలి ఆరాటం • స్వదేశంలోనే తనువు చాలించాలని తపన

• భారత పౌరసత్వం కోసం ఆవేదన • అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్న వైనం

ప్రపంచం ఎంత ముందుకు వెళ్లినా, మనిషి హృదయం చివరకు చేరాలనుకునేది పుట్టిన గడ్డకే. విదేశాల్లో సంపద, సౌకర్యాలు, విలాసవంతమైన జీవితం లభించినా.. చివరి శ్వాస మాత్రం సొంత నేలపైనే విడవాలనే తపన ఎందరో భారతీయుల మనసులో దాగి ఉంటుంది. మాతృభూమి అనేది కేవలం ఒక దేశం కాదు.. మన జ్ఞాపకాలు, మన మూలాలు, మన ఉనికి కలిసిన భావోద్వేగం. అందుకే కోట్లాది మంది విదేశాల్లో ఉన్నా, తమ గ్రామం పేరు వినగానే హృదయం ఉప్పొంగిపోతుంది. అలాంటి అరుదైన దేశభక్తికి 94 ఏళ్ల మహాలక్ష్మమ్మ నిలువెత్తు నిదర్శనం. అమెరికా పౌరసత్వాన్ని సైతం త్యజించి, భారత పౌరురాలిగానే ఈ నేలపై చివరి శ్వాస విడవాలని ఆమె చేసిన విజ్ఞప్తి ప్రతి భారతీయుడిని కదిలించే ఘటన. సొంత ఊరిలోనే తన అంత్యక్రియలు జరగాలన్న ఆమె కోరిక.. పుట్టిన నేలపై మనిషికి ఉండే అనుబంధం ఎంత గొప్పదో మరోసారి గుర్తు చేస్తోంది. (వివరాలు 5లో..)

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

◆సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

◆వర్షాకాలానికి ముందస్తు కార్యాచరణ

◆అధికారులకు పవన్ కల్యాణ్ కఠిన ఆదేశాలు

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందుగానే చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్యాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

### • పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం

గ్రామాల్లో క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతి పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే తాగునీరు నాణ్యంగా ఉండేలా తరచూ తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# పంచాయతీల్లో రూ.20 కోట్ల గోల్‌మాల్?

◆నిధుల దుర్వినియోగంపై లోతైన విచారణ

◆ప్రాథమిక విచారణలో సంచలన అంశాలు

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీల నిధుల వినియోగంపై ప్రాథమిక విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలోని 669 గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.20 కోట్ల నిధులు నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. పెట్రోల్, డీజిల్ ఖర్చుల పేరుతో ఇతరపనులకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేసి చెల్లింపులు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్రపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలికి తీయాలని నిర్ణయించారు. (వివరాలు 5లో..)

# మత మార్పిడిపై కీలక తీర్పు

## ప్రభుత్వ ఉత్తర్వుకు కోర్టు బ్రేక్

## మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు

### మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

మత మార్పిడులు, రిజర్వేషన్ల అంశంపై మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారిన తర్వాత వారికి "వెనుకబడిన తరగతి ముస్లిం" కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. ఆ ఉత్తర్వుకు చట్టబద్ధత లేదని స్పష్టం చేస్తూ పూర్తిగా రద్దు చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు కొత్త మలుపు తీసుకొచ్చింది. (వివరాలు 7లో..)

# మతసామరస్యానికి మహోత్సవం

◆ భక్తులతో కిటకిటలాడిన నెల్లూరు

◆ ఐదు రోజుల ఆధ్యాత్మిక వేడుక ప్రారంభం

◆ నెల్లూరులో ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగ

మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నెల్లూరులోని బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ వేడుకకు దేశ విదేశాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. అమరుల సమాధులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. కోర్కెలు నెరవేరాలని విశ్వసిస్తూ భక్తులు వరాల రొట్టెలను పరస్పరం పంచుకుంటున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నెల్లూరు నగరం సందడిగా మారింది.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి



నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి..)

వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటే దోమల వ్యాప్తిని సమర్థంగా అరికట్టవచ్చని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిల్వ నీటిని తొలగించే కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ విధానంలో అమలు చేయాలని సూచించారు. రోజువారీ చెత్త సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.

### అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కల్యాణ్ సూచించారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, మైక్ ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా గ్రామస్థులను చైతన్యపరచాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణను తరచూ పరిశీలించాలని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు సమర్థంగా అమలు చేస్తే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామస్థుల సహకారంతో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# ఫీజుల నియంత్రణపై సమీక్ష




(మొదటి పేజీ తరువాయి..)

అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయం, విశాఖలో జిల్లా కేంద్రీయ గ్రంథాలయం, మంగళగిరిలో స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్ నిర్మాణాలపై సమావేశంలో సమీక్ష జరిగింది. సంబంధిత భవనాల నమూనాలను మంత్రి పరిశీలించారు. వచ్చే నెలలో అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతకు ఆధునిక వసతులు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టులను చేపడుతున్నట్లు వివరించారు.

### పారదర్శకంగా అధ్యాపక నియామకాలు

విశ్వవిద్యాలయాల్లో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ఈ పోస్టులకు లక్షా 89 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. సెలక్షన్ కమిటీల ఎంపికకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. ఐటీ ఐల్లో కృత్రిమ మేధస్సు ప్రయోగశాలలు ఏర్పాటు చేయడంతో పాటు పీఎం సేతు పథకం కింద వివిధ రంగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

### విద్యా సంస్కరణలకు ప్రాధాన్యం

ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.06 లక్షల మంది విద్యార్థులు చేరినట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని వేలాది పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. విద్యా సంస్కరణల ఫలితంగానే ఈ మార్పు కనిపిస్తోందని వివరించారు. 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా అభివృద్ధి చెందినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 5 నుంచి 175 లీప్ పాఠశాలల్లో తొమ్మిదో, పదో తరగతి విద్యార్థులకు గణితం, సామాన్య శాస్త్రం బోధనలో ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రీపైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గ స్థాయిలో ఉద్యోగ మేళాలు నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. యువతకు నైపుణ్యాలు, ఉపాధి, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# పంచాయతీల్లో రూ.20 కోట్ల గోల్‌మాల్?

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామ పంచాయతీల ఖర్చుల నిర్వహణ కోసం ప్రభుత్వం రూపొందించిన స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లోని కంటింజెంట్ మాడ్యూల్‌ను కొందరు దుర్వినియోగం చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను పక్కనపెట్టి ఇతర పనులకు సంబంధించిన బిల్లులను పెట్రోల్, డీజిల్ ఖర్చులుగా నమోదు చేసి సీఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లింపులు పొందినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో నిధుల మళ్లింపు జరిగిందా అనేకోణంలో అధికారులు అన్ని రికార్డులను పరిశీలిస్తున్నారు.

### జిల్లాల వారీగా వెలుగులోకి వస్తున్న వివరాలు

పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలంలోని కొన్ని పంచాయతీల్లో డీజిల్ ఖర్చుల పేరిట సుమారు రూ.25 లక్షలు చూపినట్లు గుర్తించారు. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడులో దాదాపు రూ.17 లక్షలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో సుమారు రూ.32 లక్షలు డ్రా చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఈ వివరాల ఆధారంగా మరిన్ని పంచాయతీల ఖాతాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. జిల్లాల వారీగా లావాదేవీలను విశ్లేషిస్తూ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి ఆడిట్ చేపడుతున్నారు.

### తప్పుడు బిల్లులపై దర్యాప్తు

కాలువల మరమ్మతులు, తాగునీటి పైపులైన్ మరమ్మతులు, మోటార్ల నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ఎల్ ఈడీ వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు జరిగినట్లు బిల్లులు సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ పనులు నిజంగా జరిగాయా లేదా కేవలం బిల్లులకే పరిమితమయ్యాయా అనే అంశంపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సంబంధిత పనుల స్థలాలను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించే ప్రక్రియ కూడా ప్రారంభించనున్నారు.

### విచారణ తర్వాతే పూర్తి స్పష్టత

పంచాయతీల్లో నిధుల ఖర్చు కోసం ప్రభుత్వం ప్రత్యేక మాడ్యూళ్లను అమలు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ కొందరు అధికారులు కంటింజెంట్ మాడ్యూల్ ద్వారానే వివిధ రకాల బిల్లులను నమోదు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త విధానాలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తులో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న విచారణ పూర్తయిన తర్వాతే నిధుల దుర్వినియోగం నిజంగా జరిగిందా, బాధ్యులు ఎవరనే అంశాలపై పూర్తి స్పష్టత రానుంది. దోషులు ఉన్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు సంకేతాలు ఇస్తున్నారు.

# ఇమామ్ హుస్సేన్ త్యాగం

- సత్యానికి శాశ్వత స్ఫూర్తి
- ప్రధాని మోదీ మొహర్రం సందేశం

మొహర్రం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరించారు. సత్యం, న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఇప్పటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ధైర్యం, అచంచల సంకల్పానికి ఇమామ్ హుస్సేన్ జీవితం శాశ్వత చిహ్నమని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సందేశం విడుదల చేశారు. సత్యం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలనే విలువలను ఆయన జీవితం గుర్తు చేస్తుందని ప్రధాని తెలిపారు.

### మొహర్రం ప్రత్యేకత

ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల మొహర్రం. ఇది అత్యంత పవిత్రమైన నెలగా భావిస్తారు. ఇదే నెలతో హిజ్రీ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ పవిత్ర కాలంలో ప్రార్థనలు, ఆత్మపరిశీలన, భక్తి కార్యక్రమాలకు ముస్లింలు అధిక ప్రాధాన్యం ఇస్తారు. మొహర్రం పదో రోజు ఆశూరాగా నిర్వహిస్తారు. ఇదే రోజు కర్బలా యుద్ధంలో ప్రవక్త మహమ్మద్ మనవడు ఇమామ్ హుస్సేన్ వీరమరణం పొందిన ఘట్టాన్ని స్మరించుకుంటారు.

### కర్బలా సందేశం

కర్బలా సంఘటన త్యాగం, విశ్వాసం, అన్యాయానికి వ్యతిరేక పోరాటానికి ప్రతీకగా నిలిచింది. షియా ముస్లింలు తొలి పది రోజులు శోకదినాలుగా పాటిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. సున్నీ ముస్లింలు ఆశూరా రోజున ఉపవాసం ఉండటాన్ని పుణ్యకార్యంగా భావిస్తారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రార్థనా సమావేశాలు, శాంతి ర్యాలీలు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరించుకుంటారు. ఈ సందర్భంగా శాంతి, సత్యం, న్యాయం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ప్రతీకారమా.. ప్రజాస్వామ్యమా?

- టెన్షన్ రాజకీయం... అదే తాడిపత్రి నైజం
- ప్రమాదపు లెక్కలు... స్థానికులకు ఎక్కిళ్ళు
- "నాన్నా... ఈరోజు స్కూల్‌కు వెళ్లొద్దని ఎందుకు చెప్పారు?"

ఉదయం ఇంటి గుమ్మం దగ్గర నిలబడి ఓ చిన్నారి తన తండ్రిని అడిగిన ప్రశ్న అది. ఆ తండ్రి కిటికీ బయటకు చూపించాడు. వీధి మొత్తం పోలీసులు. ఒకవైపు రాజకీయ నాయకుల కాన్వాయ్‌లు, మరోవైపు పార్టీ జెండాలు పట్టుకున్న కార్యకర్తలు. ఎక్కడ చూసినా ఉద్రిక్త వాతావరణం. "ఈరోజు పరిస్థితి కొంచెం బాగోలేదు బాబూ..." అని మాత్రమే చెప్పగలిగాడు. కొద్దిసేపు మౌనంగా నిలబడ్డ ఆ బాలుడు మళ్లీ అడిగాడు... "నాన్నా... ఈ ఊరు మనదా... లేక రాజకీయ నాయకులదా?" ఆ ప్రశ్నకు ఆ తండ్రి దగ్గర సమాధానం లేదు. నిజానికి అది ఒక్క కుటుంబం ప్రశ్న కాదు. తాడిపత్రిలో నివసిస్తున్న వేలాది కుటుంబాల మనసులో ప్రతిరోజూ మెదులుతున్న ప్రశ్న.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో రాజకీయంగా వేడెక్కిన నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో ప్రచారాలు, విమర్శలు, ప్రతివిమర్శలు, ఆందోళనలు ఎక్కడైనా కనిపిస్తాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత చాలా ప్రాంతాల్లో రాజకీయ వేడి క్రమంగా తగ్గిపోతుంది. ప్రజల దృష్టి తిరిగి అభివృద్ధి, ఉపాధి, విద్య, వైద్యం, సాగునీరు వంటి సమస్యలపై పడుతుంది. అయితే తాడిపత్రి గురించి మాట్లాడేటప్పుడు మాత్రం వేరే చిత్రమే కనిపిస్తుందనే అభిప్రాయం తరచూ వినిపిస్తుంది. ఇక్కడ ఎన్నికలు ముగిసినా రాజకీయ పోటీ ముగియదని, అధికారాలు మారినా ఆధిపత్య పోరు మాత్రం కొనసాగుతూనే ఉంటుందని చాలామంది భావిస్తుంటారు.

### తాడిపత్రిలో మారని రాజకీయాల ముఖచిత్రం

ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హౌస్ అరెస్ట్, ఆయన చేపట్టాలనుకున్న నిరసన దీక్ష, మరోవైపు టీడీపీ శ్రేణుల ప్రతిస్పందన, భారీ పోలీసు బందోబస్తు... ఈ పరిణామాలన్నీ మరోసారి తాడిపత్రిని రాష్ట్ర రాజకీయాల కేంద్రంగా నిలబెట్టాయి. అయితే ఇది ఒక్కరోజు జరిగిన సంఘటన కాదు. ఇది ఎన్నేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ సంస్కృతికి ప్రతిబింబంగా కనిపిస్తున్న ఒక పరిణామం మాత్రమే. ఒకప్పుడు అధికారంలో ఉన్నవారిపై ప్రత్యర్థులు అన్యాయం చేశారనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పుడు అధికారంలో ఉన్నవారిపైనా అలాంటి ఆరోపణలే వస్తున్నాయి. పార్టీలు మారుతున్నాయి... నాయకులు మారుతున్నారు... కానీ ఆరోపణల స్వరూపం మాత్రం మారడం లేదు. "అప్పుడు మీరు చేశారు... ఇప్పుడు మీరు చేస్తున్నారు..." అనే రాజకీయ చక్రం ఎప్పటికీ తిరుగుతూనే ఉంటే ప్రజాస్వామ్యానికి అసలు అర్థం ఏమిటి? ప్రతీకార రాజకీయాలకు ముగింపు లేకపోతే ప్రజల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుంది? అనే ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయి.

### ప్రజా జీవితాలను వెంటాడుతున్న ఉద్రిక్తతలు

రాజకీయ నాయకులు సభలు నిర్వహిస్తున్నప్పుడు, పార్టీలు ప్రకటనలు చేస్తున్నప్పుడు, మీడియా బ్రేకింగ్ న్యూస్ ప్రసారం చేస్తున్నప్పుడు... అదే సమయంలో ఒక కూలీ పనికి వెళ్లాలా వద్దా అని ఆలోచిస్తాడు. ఒక దుకాణదారుడు షట్టర్ ఎత్తాలా వద్దా అని సందేహిస్తాడు. ఒక తల్లి తన పిల్లవాడిని స్కూల్‌కు పంపాలా వద్దా అని భయపడుతుంది. ఒక రైతు తన పొలానికి వెళ్లే ముందు పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాల్సి వస్తుంది. రాజకీయ ఉద్రిక్తతల అసలు భారం నాయకులపై కంటే సామాన్య ప్రజల భుజాలపైనే ఎక్కువగా పడుతుంది. నిజానికి తాడిపత్రి ప్రజలకు కావాల్సింది రాజకీయ యుద్ధాలు కాదు. మంచి రోడ్లు కావాలి. తాగునీరు కావాలి. పరిశ్రమలు రావాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రైతుకు సాగునీటి భరోసా కావాలి. ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగుపడాలి. పిల్లలకు నాణ్యమైన విద్య అందాలి. ఈ అంశాలపై రాజకీయ పార్టీలు పోటీ పడితే తాడిపత్రి గెలుస్తుంది. వ్యక్తులపై, ఆధిపత్యంపై పోటీ పడితే మాత్రం విభేదాలే గెలుస్తాయి.

### చట్టం ముందు అందరూ సమానం కాదా?

ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థి అంటే శత్రువు కాదు. భిన్నమైన రాజకీయ అభిప్రాయం కలిగిన వ్యక్తి మాత్రమే. ఎన్నికల సమయంలో విమర్శలు సహజమే. కానీ ఎన్నికలు ముగిశాక అందరూ ఒకే పట్టణంలో జీవించాలి. ఒకే మార్కెట్‌లో కలవాలి. ఒకే ఆసుపత్రికి వెళ్లాలి. ఒకే పండుగను జరుపుకోవాలి. ఒకే సమాజంలో కలిసి ఉండాలి. అప్పుడు రాజకీయ ద్వేషం చివరకు సమాజాన్నే చీల్చుతుంది తప్ప, ఎవరినీ గెలిపించదు. నాయకత్వం అంటే ప్రత్యర్థిని భయపెట్టడం కాదు... ప్రజలకు భరోసా ఇవ్వడం. విభేదాలను పెంచడం కాదు... సంభాషణకు మార్గం చూపడం. ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కాదు... చట్టాన్ని గౌరవించడం. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం. అదే నిజమైన నాయకత్వానికి నిర్వచనం. అలాగే ప్రతి రాజకీయ ఉద్రిక్త సమయంలో పోలీసులపై ప్రజల ఆశ ఒక్కటే. రాజకీయాలు మారవచ్చు. ప్రభుత్వాలు మారవచ్చు. నాయకులు మారవచ్చు. కానీ చట్టం మాత్రం అందరికీ సమానంగా ఉండాలి. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నారనే విశ్వాసం ప్రజల్లో బలపడితేనే ప్రజాస్వామ్యంపై నమ్మకం మరింత పెరుగుతుంది.

### నాయకుల మార్పే తాడిపత్రికి కొత్త దారి

ఇంకో ముఖ్యమైన అంశం యువత. ఈరోజు యువత నాయకుల ప్రతి మాటను, ప్రతి చర్యను గమనిస్తోంది. వారికి రాజకీయాలంటే సేవ అనే భావన కలగాలా? లేక ప్రతీకారం అనే భావన కలగాలా? అనే విషయాన్ని నాయకుల ప్రవర్తనే నిర్ణయిస్తుంది. సోషల్ మీడియా కాలంలో ఒక్క మాట లక్షల మందికి చేరుతుంది. ఒక వీడియో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తుంది. అందుకే ప్రజలను కలిపే మాటలే చరిత్రలో నిలుస్తాయి. విడదీసే మాటలు క్షణిక రాజకీయ లాభం ఇవ్వొచ్చు కానీ శాశ్వత గౌరవాన్ని మాత్రం ఇవ్వవు. తాడిపత్రిని మార్చడానికి ఢిల్లీ నుంచి ఎవరూ రావాల్సిన అవసరం లేదు. అమరావతి నుంచి ప్రత్యేక బృందాలు రావాల్సిన అవసరం లేదు. మార్పు ఇక్కడి నాయకుల నుంచే ప్రారంభమవుతుంది. ఒకరిని ఒకరు గౌరవించడం మొదలైతే... హింసకు బదులు సంభాషణ మొదలైతే... ప్రతీకారానికి బదులు ప్రజా సమస్యలపై పోటీ మొదలైతే... తాడిపత్రి రాజకీయాల కథ పూర్తిగా మారిపోతుంది. అయితే బాధ్యత నాయకులదే కాదు. ప్రజలదీ ఉంది. ద్వేషాన్ని ప్రోత్సహించే రాజకీయాలను కాకుండా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే నాయకత్వాన్ని ప్రజలు ప్రోత్సహించినప్పుడే రాజకీయ సంస్కృతి మారుతుంది. ఓటు కేవలం పార్టీ గుర్తుకు కాదు. మన భవిష్యత్తుకు. మన పిల్లల భవిష్యత్తుకు. మన సమాజ విలువలకు.

### ఫ్యాక్షన్‌లో కాదు.. అభివృద్ధిలో పోటీ పడండి

అందుకే తాడిపత్రి నాయకులకు ఒక విజ్ఞప్తి. మీరు ప్రజల ప్రేమతో నాయకులయ్యారు. అదే ప్రజలకు ఇప్పుడు ప్రశాంతత కావాలి. మీ రాజకీయాల్లో పోటీ ఉండొచ్చు. కానీ ప్రజల మధ్య వైరం ఉండకూడదు. ఒకరిని మించి ఒకరు అభివృద్ధి చేసి చూపండి. పెట్టుబడులు తీసుకురావడంలో పోటీ పడండి. పరిశ్రమలు తీసుకురావడంలో పోటీ పడండి. ఉద్యోగాలు కల్పించడంలో పోటీ పడండి. రోడ్లు నిర్మించడంలో పోటీ పడండి. ప్రజలకు మెరుగైన జీవితం ఇవ్వడంలో పోటీ పడండి. అప్పుడు తాడిపత్రి పేరు రాజకీయ ఘర్షణలకు కాదు... అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తుంది. ఎందుకంటే ఈ పట్టణం ఏ ఒక్క నాయకుడిదీ కాదు. ఏ ఒక్క పార్టీదీ కాదు. ఇది ఇక్కడ నివసిస్తున్న ప్రతి కుటుంబానిది. ప్రతి రైతుది. ప్రతి కార్మికుడిది. ప్రతి వ్యాపారిదీ. ప్రతి మహిళదీ. ప్రతి విద్యార్థిదీ. ప్రతి యువకుడిదీ. రాజకీయాలు ప్రజల కోసం ఉండాలి. ప్రజలు రాజకీయాల కోసం కాదు. చివరగా ఒకే ప్రశ్న... తాడిపత్రి నాయకులారా... మీరు మీకై మీరు మారతారా? లేక తాడిపత్రి ప్రజలే మార్పును మీ నుంచి డిమాండ్ చేసే రోజు కోసం ఎదురుచూడాలా? ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చేది కాలం కాదు... తాడిపత్రి రాజకీయ నాయకత్వం తీసుకునే నిర్ణయాలే.

# కొత్త యుగానికి నాంది

(మొదటి పేజీ తరువాయి..)

ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ గీతాంజలి శర్మ, ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు నమన్ పుష్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రోన్ సేవలను అమరావతి ప్రాంతంలో వేగంగా విస్తరించే కార్యాచరణకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం, ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు అమలుకానుంది.

### మూడు నగరాలకు అనుసంధానం

అమరావతి, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ డ్రోన్ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. లాజిస్టిక్స్, ఈకామర్స్, హెల్త్‌కేర్ రంగాల్లో సేవలను మరింత వేగంగా అందించేందుకు ఎయిర్‌బౌండ్ సంస్థ భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేయనుంది. అత్యవసర ఔషధాలు, వైద్య సామగ్రి, చిన్న పార్సిళ్ల రవాణాను తక్కువ సమయంలో పూర్తి చేసే విధంగా ఈ నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నారు. దీనివల్ల రవాణా ఖర్చు తగ్గడంతో పాటు సేవల సామర్థ్యం కూడా పెరిగే అవకాశం ఉంది.

### రోజుకు పది వేల డ్రోన్ ఫ్లైట్స్ లక్ష్యం

వచ్చే ఏడాది నాటికి రోజుకు పది వేల డ్రోన్ ఫ్లైట్స్ నిర్వహించే లక్ష్యంతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ప్రణాళిక రూపొందించింది. ఈ స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే దేశంలోనే అతిపెద్ద డ్రోన్ డెలివరీ వ్యవస్థగా అమరావతి నిలిచే అవకాశముంది. కొత్త సాంకేతికతతో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

డ్రోన్ రంగంలో నైపుణ్యం కలిగిన యువతకు కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

### సాంకేతిక రంగంలో కొత్త అవకాశాలు

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ స్వదేశీ సంస్థతో కలిసి అతిపెద్ద డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. దీనివల్ల కనెక్టివిటీ మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా దార్శనికత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికత ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు నమన్ పుష్ మాట్లాడుతూ డ్రోన్ డెలివరీ వ్యవస్థ వస్తు రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని చెప్పారు. భారీ సామర్థ్యంతో పనిచేసే డ్రోన్ నెట్‌వర్క్ ద్వారా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పార్సిళ్లను అత్యంత వేగంగా చేరవేయడమే తమ లక్ష్యమని వివరించారు.

# తిరుపతికి రెండు బుల్లెట్ రైళ్లు

(మొదటి పేజీ తరువాయి.)

హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్ మొత్తం 760.09 కిలోమీటర్ల మేర విస్తరించనుంది. ఇందులో తెలంగాణలో 180.32 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 518.54 కిలోమీటర్లు, తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మార్గం ప్రతిపాదించారు. మొత్తం 18 స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్ సహా ఆరు స్టేషన్లు ఉండనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి సహా తొమ్మిది స్టేషన్లు ప్రతిపాదించారు. ఈ మార్గం పూర్తయితే ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశం ఉంది.

### తిరుపతికి ప్రత్యేక లింక్ కారిడార్

చిత్తూరు నుంచి తిరుపతి వరకు సుమారు 65 కిలోమీటర్ల పొడవున ప్రత్యేక హైస్పీడ్ లింక్ కారిడార్ ఏర్పాటును ఎన్హెచ్ఎస్ఆర్‌సీఎల్ పరిశీలిస్తోంది. తుది స్థల నిర్ధారణ సర్వే, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్ పూర్తయిన తర్వాత కేంద్ర రైల్వే శాఖకు పంపి తుది అనుమతులు పొందనున్నారు. ఈ లింక్ అందుబాటులోకి వస్తే బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతి వరకు నేరుగా బుల్లెట్ రైలులో ప్రయాణించే అవకాశం కలుగుతుంది.

### భక్తులకు భారీ ప్రయోజనం

306 కిలోమీటర్ల చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌లో చిత్తూరు ప్రధాన స్టేషన్‌గా అభివృద్ధి కానుంది. ఈ మార్గంలో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా మొత్తం ఏడు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు కారిడార్లు పూర్తయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యం లభిస్తుంది. పర్యాటక రంగంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు కూడా మరింత విస్తరించే అవకాశం ఉంది.

### పెట్టుబడులకు కొత్త దారి

హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలను ఒకే హైస్పీడ్ నెట్‌వర్క్‌లో అనుసంధానించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిశ్రమలు విస్తరించడం, ఉపాధి అవకాశాలు పెరగడం, రవాణా వ్యవస్థ మరింత ఆధునికంగా మారడం వంటి ప్రయోజనాలు రాష్ట్రానికి దక్కనున్నాయి. ప్రస్తుతం సర్వేలు, భూసేకరణ, డీపీఆర్ తయారీ ప్రక్రియలను వేగవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. దశలవారీగా నిధుల విడుదలకు కూడా కేంద్రం సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతుల ప్రపంచ స్థాయికి చేరుకోవడంతో పాటు దక్షిణ భారత హైస్పీడ్ రైలు వ్యవస్థలో కీలక కేంద్రంగా నిలిచే అవకాశాలు మరింత బలపడనున్నాయి.

# జూలై 5కు సర్వం సిద్ధం

- భోగాపురం విమానాశ్రయానికి కౌంట్‌డౌన్
- ఉత్తరాంధ్రకు కొత్త అభివృద్ధి ద్వారం
- వేగంగా ఏర్పాట్లు

ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది షెడ్యూల్‌కు ఆమోదం రావాల్సి ఉంది. జూలై 8 నుంచి విమానాల రాకపోకలు ప్రారంభమయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయించారు.

### అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం

ప్రస్తుతం విశాఖపట్నం విమానాశ్రయం నౌకాదళ పరిధిలో ఉండటంతో అంతర్జాతీయ సర్వీసులు, రాత్

### రామాలయంలో భారీ చోరీ

# బట్టబయలు

## హుండీల దోపిడీ.. సీసీటీవీకి ముసుగు
## అనుమానంతో మొదలైన దర్యాప్తు

అయోధ్య రామాలయంలో భక్తులు సమర్పించిన కానుకల దోపిడీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికలో హుండీల నుంచి నగదు ఎలా మాయమైందో వివరాలు వెల్లడయ్యాయి. రోజూ బ్యాంకులకు జమ చేస్తున్న నగదు లెక్కల్లో తేడాలు కనిపించడంతో ఆలయ ట్రస్ట్ అప్రమత్తమైంది. సాధారణంగా ఒక్కో హుండీలో రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు నగదు ఉండేది. కొన్నివారాలుగా రూ.500 నోట్ల కట్టల్లో లోటు కనిపించడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.

### రహస్య కెమెరాలతో బయటపడిన నిజం

అనుమానాలు పెరగడంతో నగదు లెక్కించే గదిలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వరుసగా జరిగిన చోరీలు బయటపడ్డాయి. ఒక ఉద్యోగి సీసీటీవీ కెమెరా ముందు నిలబడి దృశ్యాలను అడ్డుకునేవాడు. అదే సమయంలో మరో వ్యక్తి నగదు కట్టల నుంచి డబ్బు తీసి తన దుస్తుల్లో దాచుకునేవాడని దర్యాప్తులో తేలింది. ఈ విధానం పలుమార్లు అమలు చేసినట్లు వీడియోల్లో నమోదైంది.

### నోట్ల కట్టల్లో మరో మోసం

దర్యాప్తులో మరో కీలక పద్ధతి కూడా వెలుగులోకి వచ్చింది. నగదు కట్టలు సిద్ధం చేసే సమయంలో ఒక్కో కట్టలో అదనపు నోట్లు పెట్టేవారని అధికారులు గుర్తించారు. లెక్కింపు సమయంలో కట్టల సంఖ్యామాత్రమే పరిశీలించి వౌచర్ సిద్ధం చేసేవారు. తర్వాత బ్యాంకుకు తరలించే ముందు అదనపు నోట్లు తీసివేసేవారు. దీంతో వౌచర్ లెక్కలు సరిపోతున్నట్లు కనిపించినా అసలు నగదు మాత్రం దారి మళ్లేదని నివేదిక పేర్కొంది.

### మరుగుదొడ్లలో నగదు దాచినట్లు ఆరోపణలు

దొంగిలించిన డబ్బును తొలుత ఆలయ ప్రాంగణంలోని మరుగుదొడ్లలో దాచినట్లు విచారణలో వెల్లడైంది. సరైన అవకాశం చూసుకుని ఆలయం బయటకు తరలించేవారని ఆరోపణలు ఉన్నాయి. తర్వాత మరో ప్రదేశంలో కలుసుకుని నగదును పరస్పరం పంచుకునేవారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారం 2024లో ఆలయం ప్రారంభమైనప్పటి నుంచే కొనసాగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 మధ్య కాలంలోనే సుమారు 70 చోరీ ఘటనలు సీసీటీవీ దృశ్యాల్లో నమోదైనట్లు సమాచారం.

### సిఫారసులతో ఉద్యోగాలు పొందిన సిబ్బంది

మధ్యంతర నివేదికలో మొత్తం ఎనిమిది మంది నిందితుల పేర్లు ఉన్నాయి. వీరిలో ఎక్కువ మంది నగదు లెక్కించే బాధ్యతల్లో పనిచేసిన సిబ్బందే. కొందరు బంధుత్వాలు, పరిచయాల ఆధారంగా ఉద్యోగాలు పొందినట్లు విచారణలో తేలింది. ఒకరు తన బంధువును లెక్కింపు బృందంలో చేర్పించగా, మరొకరు తన కుటుంబ సభ్యుడికి అదే విభాగంలో ఉద్యోగం ఇప్పించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నియామకాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

### భద్రతలో నిర్లక్ష్యం భారీ నష్టానికి కారణం

రోజువారీ విధులు పూర్తయ్యాక బయటకు వెళ్లే ఉద్యోగులను తనిఖీ చేయకపోవడం ప్రధాన లోపంగా తేలింది. ఈ నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని నిందితులు హుండీలు తెరిచే గదిలోనే నగదు, భక్తులు సమర్పించిన నగలు దొంగిలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెవి దిద్దులు, ముక్కుపుడకలు, గాజులు, గజ్జెలు కూడా మాయమైనట్లు సమాచారం. కొందరు నిందితులు దొంగిలించిన నగదును తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు విచారణలో బయటపడింది.

### దర్యాప్తు మరింత వేగం

ఈ కుట్రలో ఇద్దరు ప్రధాన పాత్ర పోషించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. నగదు లెక్కింపు బాధ్యతలు కేటాయించడం, ఇతరులను చేర్చుకోవడం, మొత్తం వ్యవహారాన్ని సమన్వయం చేయడం వీరి ఆధ్వర్యంలో జరిగిందని నివేదిక పేర్కొంది. ఆలయ ట్రస్ట్ గత మూడు సంపత్సరాల ఆడిట్ నివేదికలను పరిశీలించిన అధికారులు హుండీల సంఖ్య, లెక్కల నమోదులో కూడా వ్యత్యాసాలు గుర్తించారు. సీసీటీవీ పర్యవేక్షణలో లోపాలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, భద్రతా నిబంధనల అమలులో వైఫల్యం కారణంగా ఈ భారీ దోపిడీ చాలా కాలం కొనసాగిందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

# నిందితులకు వదలబోనన్న యోగి

- **దోషులపై కఠిన చర్యలు ఖాయం**
- **సిట్ నివేదిక ఆధారంగా చర్యలు**

అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో దోషులపై కఠిన చర్యలు తప్పవని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్పించిన నివేదిక అందిన వెంటనే పోలీసులు చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్న ఎనిమిది మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తయ్యాక తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

### భక్తుల విశ్వాసంతో చెలగాటం సహించం

ప్రజల విశ్వాసంతో ఎవరూ చెలగాటం ఆడే పరిస్థితిని ప్రభుత్వం అంగీకరించదని యోగి స్పష్టం చేశారు. సనాతన ధర్మంపై విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారికి ఎలాంటి మినహాయింపు ఉండదన్నారు. నిజంగా ఎవరు తప్పు చేశారో వారినే గుర్తించి శిక్షిస్తామని హామీ ఇచ్చారు. నిజాన్ని అబద్ధం నుంచి వేరు చేసి ప్రజల ముందుకు తీసుకొస్తామని పేర్కొన్నారు.

### రాజకీయ విమర్శలపై ఘాటు వ్యాఖ్యలు

రామాలయ విరాళాల వివాదాన్ని కొంతమంది రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా పెద్దది చేస్తున్నాయని యోగి ఆరోపించారు. రామభక్తులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా అయోధ్య ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే వాటిని ప్రత్యేక దర్యాప్తు బృందానికి అందించాలని సూచించారు.

### దర్యాప్తుకు సహకరించాలి

ప్రస్తుతం విచారణ నిపుణుల పర్యవేక్షణలో కొనసాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు రాజకీయ వ్యాఖ్యలు తగ్గించాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. విచారణ సహజంగా పూర్తయ్యే అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం మొదటి రోజు నుంచే పారదర్శక దర్యాప్తుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### కేజ్రీవాల్‌కు యోగి కౌంటర్

ఈ వ్యవహారంపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలను యోగి తీవ్రంగా తప్పుబట్టారు. ఢిల్లీకి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువగా కనిపించిందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అయోధ్యలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల తరహాలో ఢిల్లీలో పనిచేసి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదని వ్యాఖ్యానించారు.

### కోర్టుకు నిందితులు

విరాళాల దుర్వినియోగం కేసులో అరెస్టైన ఎనిమిది మంది ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. ప్రాథమిక విచారణ పూర్తైన తర్వాత వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడి ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రాథమిక నివేదిక సిఫార్సుల మేరకు కేసు ముందుకు సాగుతోంది. పూర్తి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ట్రస్ట్ కీలక నేత రాజీనామా

- **నైతిక బాధ్యతతో తప్పుకున్న నేతలు**
- **విరాళాల వివాదంతో కీలక పరిణామం**

అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కూడా తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. నైతిక బాధ్యతను స్వీకరిస్తూ ఇద్దరూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రాథమిక నివేదిక సమర్పించిన తర్వాత ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### దర్యాప్తు వేగం పెంచిన ప్రభుత్వం

విరాళాల దుర్వినియోగం ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. బృందం సమర్పించిన ప్రాథమిక నివేదిక ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలయ విరాళాల చోరీ, నమ్మకద్రోహం, కుట్ర వంటి అభియోగాలపై కేసు నమోదు చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. సీసీటీవీ దృశ్యాల్లో నగదు దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలు లభించినట్లు అధికారులు తెలిపారు.

### కోట్ల రూపాయలపై అనుమానాలు

ఆలయ హుండీల నుంచి సుమారు రూ.7 నుంచి రూ.7.5 కోట్ల వరకు నగదు మాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా తుది లెక్కలు ఇంకా ప్రకటించలేదు. కేసులో అరెస్టైన వారిలో నగదు లెక్కించే బాధ్యతలు నిర్వహించిన ఆలయ సిబ్బంది కూడా ఉన్నారు. ప్రస్తుతం వారి పాత్రపై పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

### ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్నాయి

ఈ వ్యవహారం రాజకీయ రంగు కూడా పులుముకుంది. ట్రస్ట్‌లోని ఉన్నతస్థాయి బాధ్యులపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. నైతిక బాధ్యత పేరుతో రాజీనామాలు మాత్రమే సరిపోవని విమర్శలు వినిపిస్తున్నాయి. దర్యాప్తు పూర్తిగా నిష్పాక్షికంగా జరగాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిపై ఒకే విధమైన ప్రమాణాలు వర్తించాలని అంటున్నారు.

### భారీ విరాళాలు స్వీకరిస్తున్న ఆలయం

2024 జనవరిలో ప్రారంభమైనప్పటి నుంచి అయోధ్య రామాలయానికి భారీగా విరాళాలు వస్తున్నాయి. ట్రస్ట్ వార్షిక నివేదిక ప్రకారం వందల కోట్ల రూపాయల ఆదాయం నమోదైంది. ప్రతిరోజూ సగటున 70 వేల నుంచి 80 వేల మంది వరకు భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నారు. వారాంతాలు, పండుగల సమయంలో ఈ సంఖ్య మరింత పెరుగుతోంది. హుండీలలో వచ్చిన నగదును బ్యాంకు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం లెక్కించే విధానం అమల్లో ఉంది.

### పూర్తి నివేదికపై అందరి దృష్టి

ప్రస్తుతం కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది. ప్రత్యేక దర్యాప్తు బృందం తుది నివేదిక సమర్పించిన తర్వాత మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. విరాళాల నిర్వహణలో ఉన్న లోపాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దే చర్యలు కూడా చేపట్టే అవకాశముంది. ఈ వ్యవహారంలో నిజాలు పూర్తిగా వెలుగులోకి రావాలని భక్తులు కూడా కోరుతున్నారు. తుది నివేదిక వెలువడిన తర్వాత ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.



- **జవాబు చెప్పాలన్న కాంగ్రెస్ ఎంపీ**
- **200 కోట్లపై సమాధానం ఇవ్వాలని డిమాండ్**

# అయోధ్య నిధుల గోల్‌మాల్ ఆరోపణలు

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ పేరుతో రూ.200 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలపై కేంద్రం, బీజేపీ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. రాముడి పేరుతో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన విరాళాల వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన కోరారు. ప్రజల విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని సేకరించిన నిధుల విషయంలో పారదర్శకత ఉండాల్సిన బాధ్యత ట్రస్ట్‌పై ఉందన్నారు.

### మోదీ, అమిత్ షా సమాధానాలు చెప్పాలి

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌కు సంబంధించి ఎలాంటి అవినీతి జరగలేదని ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ ప్రకటించారని చామల గుర్తు చేశారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్ సిట్ పోలీసులు చంపత్ రాయ్‌కు సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేయడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. అవినీతి జరగలేదంటే అరెస్టులు ఎందుకు జరిగాయో ప్రజలకు వివరించాలని ఆయన ప్రశ్నించారు. చంపత్ రాయ్‌ను కార్యదర్శి పదవి నుంచి తొలగించడం ద్వారా బాధ్యత నుంచి తప్పించుకోలేరని విమర్శించారు. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని ఎంపీ చామల డిమాండ్ చేశారు. ఇది ఒక్క రాష్ట్రానికి పరిమితమైన అంశం కాదని, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయమని అన్నారు. అందువల్ల ప్రతి సందేహానికి స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

### ఎంపీల కొనుగోలుకు రాముడు సొమ్ములు

బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలను, మహారాష్ట్రలో శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన ఎంపీలను డబ్బుతో బీజేపీ కొనుగోలు చేసిందని చామల ఆరోపించారు. ఒక్కో ఎంపీకి రూ.75 కోట్లు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా రక్షించిందని విమర్శించారు. దేశంలోని సాధారణ ప్రజలు తమ ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రామమందిర నిర్మాణం కోసం భక్తితో విరాళాలు అందించారని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ డబ్బు దేవుడి ఆలయ నిర్మాణం కోసం ఇచ్చారని, ఎలాంటి అక్రమాలకు ఉపయోగించడానికి కాదని స్పష్టం చేశారు. విరాళాల వ్యవహారంలో ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని కాపాడటమే అన్ని బాధ్యతల కంటే ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు.



# 420 హామీలతో కాంగ్రెస్ మోసం

(మొదటి పేజీ తరువాయి.)

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త సంక్షేమ పథకాలు తీసుకురాలేదని ఆరోపించారు. విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.12 వేల కోట్లకు చేరాయని, దీని వల్ల అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

### మహిళల హామీలపై ఎద్దేవా

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు కనీసం లక్షాధికారులను కూడా చేయలేకపోయారని విమర్శించారు. ప్రజలకు బంగారం ఇస్తామన్న మాటలు చెప్పిన ప్రభుత్వం, తులం ఇనుము కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు తగిన పాలన అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియపై దిశానిర్దేశం

సమావేశంలో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా కేటీఆర్ పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు ఇచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో కొనసాగేందుకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని పార్టీ నాయకులకు సూచించారు.

### పార్టీ బలోపేతంపై దృష్టి

బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలను వివరించాలని సూచించారు.

### కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

తెలంగాణను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ బీఆర్ఎస్‌ను మరింత బలంగా తీర్చిదిద్దాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించండి

- **కాలేజీల అక్రమాలపైనా చర్యలు తీసుకోండి**
- **ఫీ రీయింబర్స్‌మెంట్‌తో సరిపోదు**
- **రేవంత్ సర్కారుకు విజయశాంతి సూచనలు**

తెలంగాణలో ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు చేశారు. హైకోర్టు మధ్యంతర ఆదేశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆమె కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు ఆదేశాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

### ఫీజులు వసూలు చేస్తే నాణ్యమైన విద్య

విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ కాలేజీలు అదే స్థాయిలో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత కూడా ఉందని విజయశాంతి పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా ప్రమాణాలు ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఫీజులు మాత్రమే వసూలు చేసి విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

### విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు

గతంలో విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికలో అనేక ప్రైవేట్ కాలేజీలు కనీస ప్రమాణాలు పాటించడం లేదని వెల్లడైందని విజయశాంతి గుర్తు చేశారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మరణాలు లక్షపైనేనా?

(మొదటి పేజీ తరువాయి..)

### లా గువేరాలో తీవ్ర విధ్వంసం

రాజధాని కారకాస్‌తో పాటు పలు నగరాలు భూకంప ప్రభావానికి గురైనప్పటికీ తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం సంభవించింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల ప్రకారం అక్కడ వందకు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమైనట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసింది.

### అంతర్జాతీయ సహాయం వెల్లువ

ఈ విపత్తు నేపథ్యంలో ప్రపంచ దేశాలు వెనెజువెలాకు అండగా నిలుస్తున్నాయి. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపిస్తున్నాయి. సహాయం అందిస్తున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది.

### సోషల్ మీడియాపై ఆంక్షల ఎత్తివేత

భూకంపం తర్వాత సమాచార మార్పిడి వేగవంతం కావాలని ఐక్యరాజ్యసమితి సూచించింది. అత్యవసర సమాచారం ప్రజలకు త్వరగా చేరేందుకు సోషల్ మీడియా అవసరమని పేర్కొంది. ఈ సూచన మేరకు ప్రభుత్వం గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేసి 'ఎక్స్' వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో సహాయక చర్యలకు సంబంధించిన సమాచారం వేగంగా ప్రజలకు చేరుతోంది.

### సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ సహాయక కార్యక్రమాలను మరింత వేగవంతం చేసింది. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు, ఆహారం, తాగునీరు, తాత్కాలిక ఆశ్రయాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న ప్రతి ఒక్కరిని సురక్షితంగా బయటకు తీసుకురావడమే ప్రస్తుతం ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొంటున్నారు. గల్లంతైన వారి ఆచూకీ లభించే కొద్దీ మృతుల సంఖ్యలో మరింత పెరుగుదల ఉండొచ్చనే ఆందోళన కొనసాగుతోంది.

# మత మార్పిడిపై కీలక తీర్పు

(మొదటి పేజీ తరువాయి..)

2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వు జారీ చేసింది. వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, డినోటిఫైడ్ కమ్యూనిటీలు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారినా కూడా వారికి బీసీ ముస్లిం కేటగిరీ కింద రిజర్వేషన్ కొనసాగుతుందని పేర్కొంది. అలాగే ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రత్యేక బీసీ ముస్లిం వర్గాల్లో ఒకటిగా పరిగణిస్తూ కమ్యూనిటీ సర్టిఫికెట్లు జారీ చేయవచ్చని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని పలువురు న్యాయస్థానంలో సవాలు చేశారు.

### మతం మారితే ప్రత్యేక వర్గం కాదు

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టపరంగా సరైనది కాదని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఇస్లాం మతంలోకి మారిన వ్యక్తి కేవలం ముస్లింగా మాత్రమే పరిగణించబడతాడని తెలిపింది. ప్రత్యేక వెనుకబడిన ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం సాధ్యం కాదని కోర్టు పేర్కొంది. మత మార్పిడి ఒక్కటే ప్రత్యేక సామాజిక వర్గ హోదా కల్పించదని స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది.

### ఏడు ముస్లిం వర్గాలపై స్పష్టత

అన్సార్, దక్కనీ ముస్లింలు, దుబేకుల, లబ్బాయి, మాపిళ్ళ, షేక్, సయ్యద్ వంటి ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రత్యేక ముస్లిం వర్గాల్లో కొత్తగా మతం మారిన వారిని సభ్యులుగా చేర్చలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. ఆ వర్గాలకు చారిత్రక, సామాజిక నేపథ్యం ఉన్నందున మత మార్పిడి ఆధారంగా సభ్యత్వం ఇవ్వడం చట్టబద్ధం కాదని పేర్కొంది. అలాంటి వారికి ఆ వర్గాల కింద రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని స్పష్టం చేసింది.

### తమిళనాడు ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

జూలై 2008లో జారీ చేసిన ఉత్తర్వు ద్వారా ఈ ఏడు ముస్లిం వర్గాలను ప్రత్యేక బీసీ కేటగిరీలో చేర్చారు. అయితే ఇతర సామాజిక వర్గాల నుంచి ఇస్లాంలోకి మారిన వారికి కూడా అదే ప్రయోజనాలు వర్తింపజేయాలన్న 2024 నిర్ణయాన్ని హైకోర్టు చెల్లదని తేల్చింది. దీంతో తమిళనాడు ప్రభుత్వానికి గట్టి న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. భవిష్యత్తులో మత మార్పిడులు, రిజర్వేషన్లకు సంబంధించిన విధానాలపై ఈ తీర్పు ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గాదె సాయికృష్ణ ఎపిసోడ్‌లో ట్విస్ట్

## కేసు ముగిసిందా... మొదలైందా?

కొన్ని కేసులు కాలంతో ముగిసిపోవు. అవి వ్యవస్థల పనితీరును, చట్ట పరిపాలనను, ప్రభుత్వాల జవాబుదారీతనాన్ని ప్రశ్నించే ప్రజా చర్చగా మారుతాయి. గాదె సాయికృష్ణ అదృశ్యం వ్యవహారం కూడా ఇప్పుడు అలాంటి కీలక మలుపులో నిలిచింది. మొదట ఒక యువకుడు కనిపించకుండా పోయిన ఘటనగా ప్రారంభమైన ఈ కేసు, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. సిట్ దర్యాప్తు, కుటుంబ సభ్యుల ఆరోపణలు, రాజకీయ విమర్శలు, న్యాయస్థాన పర్యవేక్షణ, పోలీసు అధికారుల పాత్రపై తలెత్తిన సందేహాలు ఈ వ్యవహారాన్ని మరింత సంక్లిష్టంగా మార్చాయి. సాయికృష్ణకు అసలు ఏమైంది? ఆయన ఆచూకీ వెనుక దాగి ఉన్న నిజం ఏమిటి? ఆధారాలు ఏమి చెబుతున్నాయి? బాధ్యులు ఎవరు? వంటి ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం రాలేదు. ఇదే సమయంలో అధికారిక సమాచారం లోటు కారణంగా అనేక అనుమానాలు, ఊహాగానాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ కేసు ముగిసిందని చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. వాస్తవానికి దర్యాప్తు ఇప్పుడు మరింత కీలక దశలోకి అడుగుపెట్టినట్లు కనిపిస్తోంది. చివరికి కోర్టు ముందుకు వచ్చే ఆధారాలు, దర్యాప్తు సంస్థల తుది నివేదికలే ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వనున్నాయి. అప్పటి వరకు గాదె సాయికృష్ణ కేసు రాష్ట్ర రాజకీయాలు, పోలీసు వ్యవస్థ, న్యాయ ప్రక్రియలపై ప్రశ్నలు లేవనెత్తుతూనే ఉండే అవకాశం ఉంది.

### సాయికృష్ణకు ఏమైంది? ఆధారాలే కీలకం

వాస్తవానికి దర్యాప్తులో కొన్ని విషయాలు బయటకు వచ్చాయనే ప్రచారం జరుగుతున్నప్పటికీ అసలు చిక్కు ఇప్పుడే మొదలైందని చెప్పాలి. ఎందుకంటే ఇప్పటి వరకు ప్రధాన ప్రశ్న "సాయికృష్ణ ఎక్కడ?" అనేది అయితే, ఇకపై "సాయికృష్ణకు అసలు ఏమైంది?" అనేదే కేంద్రబిందువుగా మారబోతోంది. ఒకవేళ సాయికృష్ణ మరణించినట్లు నిర్ధారణ అయితే ఆయన మరణానికి కారణం ఏమిటి? ఎప్పుడు జరిగింది? ఎక్కడ జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? అనే ప్రశ్నలతో పాటు అత్యంత కీలకమైన మరో ప్రశ్న ముందుకొస్తుంది... ఆయన భౌతిక ఆనవాళ్లు ఎక్కడ? ఈ కేసులో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అంశం అదే. ఒక వ్యక్తి మరణించినట్లు తేలితే అతని మృతదేహం ఎక్కడ ఉంది? ఎవరైనా తరలించారా? దాచారా? లేక నాశనం చేశారా? అనేవి సాధారణ ప్రశ్నలు కావు. ఏ క్రిమినల్ కేసులోనైనా మృతదేహం, ఫోరెన్సిక్ ఆధారాలు, సంఘటన స్థలం, డిజిటల్ రికార్డులు, కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజీలు, వాహనాల కదలికలు, సాక్షుల వాంగ్మూలాలు అన్నీ దర్యాప్తుకు కీలకమైనవి. మృతదేహం దొరకకపోయినా శాస్త్రీయ ఆధారాలు దర్యాప్తుకు మార్గం చూపగలవు.

### విజయలక్ష్మి ఆరోపణలు.. కోర్టు తీర్పే కీలకం

ఈ కేసులో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి చేస్తున్న ఆరోపణలు కూడా ప్రజల్లో విస్తృత చర్చకు దారితీశాయి. తన కుమారుడు పోలీసు కస్టడీలోనే మరణించాడని, ఆధారాలు మాయం చేసే ప్రయత్నాలు జరిగాయని ఆమె పదేపదే ఆరోపిస్తున్నారు. ఇటువంటి ఆరోపణలను కొందరు భావోద్వేగాల ప్రభావంగా భావించవచ్చు. కానీ బాధిత కుటుంబం చెబుతున్న ప్రతి అంశాన్ని దర్యాప్తు సంస్థలు పరిశీలించాల్సిన బాధ్యత ఉంటుంది. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యుల అనుమానాలే తర్వాత కీలక ఆధారాలుగా మారిన ఉదాహరణలు ఉన్నాయి. అందువల్ల విజయలక్ష్మి ఆరోపణలు నిజమా కాదా అన్నది దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలే తేల్చాల్సి ఉంటుంది. ఈ కేసులో మాజీ సీఐ నాగరాజు పేరు ఎక్కువగా వినిపిస్తోంది. ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో, మీడియాలో ఆయన పాత్రపై విస్తృత చర్చ జరుగుతోంది. దీనికి కారణం కేసులో ఆయన ప్రమేయంపై వస్తున్న ఆరోపణలే. అయితే చట్టపరంగా నేరం రుజువయ్యే వరకు ప్రతి వ్యక్తి నిర్దోషిగానే పరిగణించబడతాడు. అందువల్ల ఆరోపణలు ఎంత తీవ్రమైనవైనా తుది నిర్ణయం కోర్టుదే. అయినప్పటికీ ఒక పోలీసు అధికారి పేరు ఇంత పెద్ద వివాదంలో రావడం పోలీసు శాఖ ప్రతిష్టకు సవాలుగా మారింది.

### ఉన్నతాధికారుల పాత్రపై కీలక ప్రశ్నలు

ఇక ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్న మరో ప్రశ్న పోలీసు ఉన్నతాధికారుల పాత్ర గురించే. ఒక వ్యక్తి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదులు చేశారు. రాజకీయ వివాదం పెరిగింది. కోర్టు జోక్యం చేసుకుంది. మీడియా నిరంతరం ఈ అంశాన్ని చర్చించింది. అయినప్పటికీ ఈ వ్యవహారం ప్రారంభ దశలోనే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లలేదా? వెళ్లి ఉంటే వెంటనే ఎందుకు చర్యలు తీసుకోలేదు? సమస్య ఇంత పెద్దదయ్యే వరకు ఎందుకు వేచి చూశారు? అనే ప్రశ్నలు సహజంగానే వస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సందేహాలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంటుంది. ఇక్కడే మరో ప్రశ్న తలెత్తుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, హోంశాఖ, ఉన్నతాధికారులకు ఈ అంశంపై ముందుగానే సమాచారం ఉందా? ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? లేక సమాచారం దాచిపెట్టబడిందా? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. ప్రభుత్వాలు నేరుగా ఘటనల్లో భాగస్వాములు కాకపోయినా, వాటిని సమర్థంగా నిర్వహించడంలో విఫలమైతే రాజకీయంగా మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఈ కేసు కూడా అదే కోవలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### అందరి చూపు కోర్టు వైపే!

ఇప్పటివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనిత వంటి నాయకుల స్పందనలపై కూడా చర్చ జరుగుతోంది. అయితే ప్రజల్లో ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్న మాత్రం పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు బహిరంగంగా స్పందించడం లేదన్నదే. విచారణ కొనసాగుతుండటం, కోర్టు పర్యవేక్షణ ఉండటం, దర్యాప్తు రహస్యత వంటి కారణాలు ఉండవచ్చు. కానీ అధికారిక సమాచారం లోటు ఎంత ఎక్కువగా ఉంటే ప్రజల్లో ఊహాగానాలు కూడా అంతే పెరుగుతాయి. అందుకే పారదర్శకతపై ఇప్పుడు మరింత ఒత్తిడి పెరుగుతోంది. ఈ వ్యవహారంలో హైకోర్టు పాత్ర అత్యంత కీలకంగా మారింది. ప్రస్తుతం కేసు న్యాయస్థాన పర్యవేక్షణలో కొనసాగుతున్నందున రాబోయే విచారణలు కీలక మలుపులు తిప్పే అవకాశం ఉంది. సాయికృష్ణ పరిస్థితిపై అధికారిక సమాచారం ఏమిటి? సిట్ నివేదిక ఏం చెబుతోంది? సాక్ష్యాధారాల స్థితి ఏమిటి? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? దర్యాప్తు సరైన దిశలో సాగుతోందా? వంటి అంశాలను కోర్టు పరిశీలించే అవకాశం ఉంది. కోర్టు నిర్ణయాలే ఈ కేసు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

### ప్రభుత్వానికి పరీక్షగా సాయికృష్ణ కేసు

విజయలక్ష్మి తరపున వస్తున్న డిమాండ్లలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న అంశం కూడా ప్రధానంగా ఉంది. ఇలాంటి సందర్భాల్లో కోర్టు భావోద్వేగాల కంటే అందుబాటులో ఉన్న ఆధారాలు, చట్టపరమైన ప్రమాణాలు, దర్యాప్తు అవసరాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అందువల్ల తదుపరి పరిణామాలు పూర్తిగా విచారణ పురోగతిపైనే ఆధారపడి ఉంటాయి. ప్రతి ప్రభుత్వానికి కొన్ని సంఘటనలు శాశ్వత పరీక్షలుగా నిలుస్తాయి. ఆ సంఘటనలో ప్రభుత్వం ఎలా స్పందించింది అనేదే చరిత్ర గుర్తుంచుకుంటుంది. సాయికృష్ణ కేసు కూడా అలాంటి మలుపులో నిలిచినట్లు కనిపిస్తోంది. వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వం పారదర్శకతను చాటుకున్నట్లవుతుంది. లేకపోతే అనుమానాలు, ఆరోపణలు, ప్రశ్నలు కొనసాగుతూనే ఉంటాయి. అప్పుడు ఇది కేవలం ఒక క్రిమినల్ కేసు కాకుండా ప్రభుత్వానికి రాజకీయంగా కూడా భారంగా మారే అవకాశం ఉంది.

### ముగియని కేసు.. సమాధానం కోసం ఎదురుచూపులు

గాదె సాయికృష్ణ కేసు ముగిసిందని ఇప్పుడే చెప్పడం తొందరపాటు అవుతుంది. వాస్తవానికి ఈ కేసు ఇప్పుడు మరింత కీలక దశలోకి ప్రవేశించింది. ఒక యువకుడి అదృశ్యం వెనుక నిజంగా ఏమి జరిగింది? ఎవరెవరు బాధ్యులు? వ్యవస్థ ఎక్కడ విఫలమైంది? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉన్నాయి. ఇది కేవలం ఒక కుటుంబం న్యాయపోరాటం మాత్రమే కాదు. ఇది చట్ట పరిపాలన, పోలీసు వ్యవస్థ జవాబుదారీతనం, ప్రభుత్వ పారదర్శకత, న్యాయవ్యవస్థ పట్ల ప్రజల విశ్వాసానికి సంబంధించిన పరీక్షగా మారింది. చివరికి కోర్టు తీర్పులు, దర్యాప్తు సంస్థల ఆధారాలు, వెలుగులోకి వచ్చే వాస్తవాలే ఈ కేసుకు తుది సమాధానం చెప్పబోతున్నాయి. అప్పటివరకు ఒక ప్రశ్న మాత్రం రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉంటుంది—"గాదె సాయికృష్ణకు ఎందుకు నిజంగా ఏమైంది?" అతన్ని ఎందుకు చంపాల్సి వచ్చింది.. చంపిన తర్వాత ఆ శవాన్ని ఎందుకు ఆనవాళ్లు లేకుండా చేయాల్సి వచ్చింది.. ?? ఇవే ఇపుడు అందరినీ వెంటాడుతున్న మిలియన్ డాలర్ల ప్రశ్న..

# మతసామరస్యానికి మహోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన నెల్లూరు
- ఐదు రోజుల ఆధ్యాత్మిక వేడుక ప్రారంభం

నెల్లూరులో ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగ మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నెల్లూరులోని బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ వేడుకకు దేశ విదేశాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. అమరుల సమాధులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. కోర్కెలు నెరవేరాలని విశ్వసిస్తూ భక్తులు వరాల రొట్టెలను పరస్పరం పంచుకుంటున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నెల్లూరు నగరం సందడిగా మారింది.

### స్వర్ణాల చెరువు వద్ద భక్తుల సందడి

రొట్టెల పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలిచే స్వర్ణాల చెరువు వద్ద భక్తుల రద్దీ భారీగా కనిపిస్తోంది. పదిఘాట్ల వద్ద వరాల రొట్టెల మార్పిడి కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. సమాధుల దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండగా చెరువు పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేస్తున్నారు.

### ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మంత్రి నారాయణ మాట్లాడుతూ బారా షహీద్ దర్గాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్వర్ణాల చెరువులో నీటి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. రొట్టెల పండుగ నిర్వహణ కోసం 6,315 మంది మున్సిపల్ సిబ్బంది, 1,870 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. చెరువులో షికారుకు బోట్లు ఏర్పాటు చేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తాను రొట్టె స్వీకరించినట్లు మంత్రి తెలిపారు.

జిల్లా కలెకట

### జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను నియమించి చెరువులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### మతసామరస్యానికి చిరునామా

ఈ నెల 26 నుంచి 30 వరకు కొనసాగే రొట్టెల పండుగకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ మతాలకు చెందిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర విశ్వాసాలను గౌరవించడం ఈ ఉత్సవం ప్రత్యేకతగా నిలుస్తోంది. కోర్కెలు నెరవేరిన తర్వాత రొట్టెలను పరస్పరం పంచుకోవడం ఈ పండుగకు ప్రత్యేక సంప్రదాయం.

# పక్కా ప్రణాళికతో హత్య?

- తండ్రి సంచలన ఆరోపణలు
- రాధా గాయత్రి కేసులో సంచలన మలుపు

విశాఖకు చెందిన టెకీ రాధా గాయత్రి అనుమానాస్పద మృతి కేసు కొత్త మలుపు తిరిగింది. తన కుమార్తెను ముందస్తు ప్రణాళిక ప్రకారమే హత్య చేశారని ఆమె తండ్రి సుధాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. చంపాలనే ఉద్దేశంతోనే అల్లుడు శ్రీచరణ్ రాధా గాయత్రిని ముస్సోరీకి తీసుకెళ్లాడని మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటలకు ఆమె మరణించినట్లు చెప్పి, రెండు గంటల తర్వాత తనకు ఫోన్ చేశాడని తెలిపారు. అప్పటికే పలువురితో సంప్రదింపులు జరిపినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

### అనుమానాలకు కారణాలివే

భార్యపై నిజంగా ప్రేమ ఉంటే దశదినకర్మకు ఎందుకు హాజరుకాలేదని సుధాకర్ ప్రశ్నించారు. సింహాచలం ప్రాంతంలోని ఇంటిని ఒక్కసారిగా ఖాళీ చేయడం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు. మొబైల్ ఫోన్ స్విచాఫ్ చేసి విశాఖలోనే తిరుగుతున్నాడని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ముందుగానే న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవడం కూడా అనుమానాలను మరింత పెంచుతోందని చెప్పారు. శ్రీచరణ్‌ను అతని కుటుంబ సభ్యులే పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తును ముస్సోరీ పోలీసులు వేగవంతం చేయాలని కోరారు.

### అత్త స్పందన

ఈ ఆరోపణలపై శ్రీచరణ్ తల్లి సీతామహాలక్ష్మి తొలిసారిగా స్పందించారు. తమ కుమారుడు ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ఒకవేళ అతడు తప్పు చేసినట్లు రుజువైతే తామే ప్రాణాలు తీసుకుంటామని భావోద్వేగంగా చెప్పారు. శ్రీచరణ్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడో తమకు తెలియదని, న్యాయవాది సూచనల మేరకు వ్యవహరిస్తున్నాడని వెల్లడించారు. విశాఖను విడిచి వెళ్లే ఆలోచన తమకు లేదని కూడా స్పష్టం చేశారు.

### దర్యాప్తుపై ఉత్కంఠ

రాధా గాయత్రి తండ్రి ఫిర్యాదు ఆధారంగా ముస్సోరీ పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మరోవైపు రాధా గాయత్రి దశదినకర్మకు కూడా శ్రీచరణ్ హాజరుకాకపోవడం కుటుంబ సభ్యుల అనుమానాలను మరింత పెంచింది. అయితే ఇప్పటివరకు హత్య ఆరోపణలు కోర్టులో రుజువు కాలేదు. దర్యాప్తు సంస్థలు సేకరించే ఆధారాలు, విచారణ ఫలితాల ఆధారంగానే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసు ప్రస్తుతం రెండు కుటుంబాల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య కీలక దశలో కొనసాగుతోంది.

# వెనెజువెలా విలవిల

- భారీ తీవ్రతో విధ్వంసం
- వణికించిన మహాభూకంపం
- వందేళ్లలోనే భయానక విపత్తు
- ఎంత మంది చనిపోయారో?
- వేల మంది మిస్సయ్యారంటూ వార్తలు
- లక్ష వరకు ఉండొచ్చంటున్న ఎక్స్‌పర్ట్స్

లాటిన్ అమెరికా దేశమైన వెనెజువెలాలో సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాలు దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ భవనాలు కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది గత వందేళ్లలో వెనెజువెలాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఒకటిగా అధికారులు పేర్కొంటున్నారు.

### భారీ ప్రాణనష్టంపై ఆందోళన

అమెరికా భూగర్భ శాస్త్ర సర్వే ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ విపత్తులో భారీ ప్రాణనష్టం సంభవించి ఉండొచ్చని భావిస్తున్నారు. మరణాల సంఖ్య లక్ష వరకు చేరే అవకాశం ఉందని అంచనా వ్యక్తమైంది. అయితే ఈ సంఖ్యపై ఇప్పటివరకు అధికారిక ధ్రువీకరణ లేదు. గాయపడిన వారి సంఖ్య, శిథిలాల కింద చిక్కుకున్న వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

### రాజధానిలో సహాయక చర్యలు

కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టం కావడంతో రెస్క్యూ బృందాలు నిరంతరం గాలింపు చర్యలు చేపడుతున్నాయి. చకావో ప్రాంతంలో కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడగా, పలువురు ఇంకా గల్లంతైనట్లు సమాచారం. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సహాయక చర్యలను మరింత వేగవంతం చేసింది.

### అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అవసరమైతే అంతర్జాతీయ సహాయం కూడా కోరుతామని వెల్లడించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. పలు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. చమురు ఉత్పత్తి కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై పెద్ద నష్టం జరిగినట్లు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదని అధికారులు తెలిపారు.

### సునామీ హెచ్చరిక.. తర్వాత ఉపసంహరణ

భూకంపం అనంతరం అమెరికా పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం హ్యూర్టో రికో, అమెరికా వర్జిన్ దీవులు, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేసింది. అనంతరం పరిస్థితిని సమీక్షించిన అధికారులు ప్రమాదం తగ్గినట్లు గుర్తించి ఆ హెచ్చరికను ఉపసంహరించారు. దీంతో తీర ప్రాంత ప్రజలు కొంత ఊరట పొందారు.

### భూకంపాలకు సున్నితమైన ప్రాంతం

కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే ప్రాంతంలో వెనెజువెలా ఉండటంతో అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. 1812లో సంభవించిన 7.5 తీవ్రత భూకంపంలో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 1967లో కారకాస్‌ను తాకిన మరో భారీ భూకంపంలో వందలాది మంది మరణించారు. ఆ ఘటన తర్వాత భవన నిర్మాణ నిబంధనలను కఠినతరం చేశారు. తాజా భూకంపం మరోసారి వెనెజువెలాలో ప్రకృతి విపత్తుల తీవ్రతను ప్రపంచానికి గుర్తు చేసింది.

- వెనెజువెలాకు భారత్ అండ
- భారత్ నుంచి అత్యవసర సహాయం

భారీ భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అత్యవసర సహాయాన్ని అందించింది. మానవతా దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ అమిస్టాడ్' పేరుతో ప్రత్యేక సహాయక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రకృతి విపత్తుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వెనెజువెలా ప్రజలకు తక్షణ సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టింది.

### రెండు వాయుసేన విమానాలతో సాయం

భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 రవాణా విమానాల్లో సహాయక సామగ్రిని వెనెజువెలాకు పంపించారు. ఈ విమానాల్లో 35 టన్నులకు పైగా అత్యవసర సహాయక వస్తువులు, మందులు, వైద్య పరికరాలు తరలించారు. భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్ కూడా ఈ బృందంతో కలిసి బయలుదేరింది. బాధిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాన్ని పంపినట్లు ప్రభుత్వం తెలిపింది.

### జైశంకర్ ప్రకటన

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో ఈ విషయాన్ని ప్రకటించారు. వెనెజువెలాకు సహాయం అందించే ఈ

# ఓటమిని మర్చిపోదాం



### తిరిగి పుంజుకుంటాం: అయ్యర్

ఐర్లాండ్ చేతిలో తొలి టీ20లో ఎదురైన పరాజయం తర్వాత భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టుకు ధైర్యం చెప్పాడు. ఆరంభంలో భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని, స్వింగ్‌ను సమర్థంగా ఉపయోగించుకుని త్వరగా వికెట్లు తీశారని అన్నాడు. అయితే మధ్య ఓవర్లలో ప్రణాళికలను సరిగా అమలు చేయలేకపోవడం వల్ల ప్రత్యర్థి కోలుకుని ఎక్కువ పరుగులు చేశాడని విశ్లేషించాడు. ఆరంభాన్ని చూస్తే 140 పరుగుల లక్ష్యమే ఉండాల్సిందని, కానీ ఐర్లాండ్ 10 నుంచి 15 పరుగులు అదనంగా సాధించిందని పేర్కొన్నాడు. తొలి మ్యాచ్‌లో ఓడినా దాన్నే పట్టుకుని ఉండబోమని అయ్యర్ స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు చాలానే ఉన్నాయని, రెండో టీ20లో పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతామని చెప్పాడు. గెలవాలంటే ప్రతి మ్యాచ్‌ను తీవ్రంగా తీసుకోవాలని, ఏ ప్రత్యర్థినీ తేలికగా అంచనా వేయకూడదని సూచించాడు. హర్షిత్ రాణా గాయం నుంచి కోలుకుని అద్భుత ప్రదర్శన చేయడం ప్రశంసనీయమని, శివమ్ దూబే కూడా కీలక సమయంలో జట్టుకు ఉపయోగపడ్డాడని కొనియాడాడు.

మరోవైపు ఐర్లాండ్ కెప్టెన్ లోర్కన్ టక్కర్ ఈ విజయాన్ని తమ జట్టుకు చారిత్రక ఘట్టంగా అభివర్ణించాడు. ప్రపంచ ఛాంపియన్ భారత్‌పై స్వదేశంలో తొలి విజయం సాధించడం ప్రత్యేకమని చెప్పాడు. తెర వెనుక శ్రమించిన ప్రతి ఒక్కరి కృషికే ఈ ఫలితం దక్కిందని పేర్కొన్నాడు. ఇప్పుడు సిరీస్‌ను కూడా కైవసం చేసుకోవడమే తమ తదుపరి లక్ష్యమని టక్కర్ స్పష్టం చేశాడు.

# భారత్‌కు ఐర్లాండ్ షాక్

- చరిత్ర సృష్టించిన ఐరిష్ జట్టు
- భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ

బెల్‌ఫాస్ట్‌లో జరిగిన తొలి టీ20లో ఐర్లాండ్ చరిత్ర సృష్టించింది. భారత్‌పై 34 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి అన్ని ఫార్మాట్లలో తొలిసారి భారత జట్టును ఓడించింది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కన్ టక్కర్ 36 బంతుల్లో 50 పరుగులు సాధించాడు. గారెత్ డెలానీ 32 బంతుల్లో 49 పరుగులతో జట్టుకు కీలక స్కోరు అందించాడు. నిర్ణీత 20 ఓవర్లలో ఐర్లాండ్ 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. భారత బౌలర్ హర్షిత్ రాణా మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ నాలుగు ఓవర్లలో 57 పరుగులు ఇచ్చి వికెట్ తీయలేకపోయాడు.

### అభిషేక్ పోరాటం వృథా

183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు అభిషేక్ శర్మ మెరుపు ఆరంభం ఇచ్చాడు. కేవలం 20 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసినా మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. మిగతా బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోవడంతో భారత ఇన్నింగ్స్ 18.5 ఓవర్లలో 148 పరుగులకే ముగిసింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఐర్లాండ్ 10 ఆధిక్యం సాధించింది. ఈ విజయం ఐరిష్ క్రికెట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. భారత్ రెండో టీ20లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే ఒత్తిడిలోకి వెళ్లింది.

# చరిత్ర సృష్టించిన స్టోక్స్

## 250 వికెట్లతో అరుదైన ఘనత

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టెస్టు క్రికెట్‌లో మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. న్యూజిలాండ్‌తో నాటింగ్‌హామ్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మక మూడో టెస్టులో అద్భుత బౌలింగ్‌తో 250 టెస్టు వికెట్ల ఘనత సాధించాడు. రెండో రోజు ఉదయం మూడు కీలక వికెట్లు పడగొట్టి కివీస్ ఇన్నింగ్స్‌ను కుదేలు చేశాడు. మొత్తం 21 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసి ఇంగ్లండ్ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు. తొలి రోజు డెవాన్ కాన్వే వికెట్‌తో ప్రత్యర్థి భారీ భాగస్వామ్యాన్ని విడగొట్టిన స్టోక్స్, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించాడు. ఈ మ్యాచ్‌కు ముందు జట్టు నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా ఒక టెస్టుకు దూరమైన స్టోక్స్, తిరిగి జట్టులోకి వచ్చి తన ప్రదర్శనతో విమర్శలకు సమాధానం చెప్పాడు. డారిల్ మిచెల్, విల్ ఓరూర్కే, మిచెల్ సాంట్నర్ వికెట్లతో తన అనుభవాన్ని మరోసారి నిరూపించాడు. టెస్టు క్రికెట్‌లో 7 వేలకుపైగా పరుగులు, 250కిపైగా వికెట్లు సాధించిన రెండో ఆటగాడిగా స్టోక్స్ చరిత్రలో నిలిచాడు. ఈ ఘనతను గతంలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలిస్ మాత్రమే సాధించాడు. న్యూజిలాండ్ 438 పరుగులకు ఆలౌట్ కాగా, ఒక దశలో 361 పరుగులకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయిన కివీస్ చివరి ఎనిమిది వికెట్లను కేవలం 77 పరుగుల వ్యవధిలోనే కోల్పోవడం మ్యాచ్‌కు కీలక మలుపుగా మారింది.

# వైభవ్ కొంచెం వెయిట్ చేయాలి

భారత్-ఐర్లాండ్ తొలి టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కకపోవడం అభిమానులను నిరాశపరిచింది. కేవలం 15 ఏళ్ల 91 రోజుల వయసులోనే భారత జట్టులో ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ అరంగేట్రం చేస్తాడని అందరూ భావించారు. అయితే తుది జట్టులో అతడికి అవకాశం ఇవ్వలేదు. టాస్ సందర్భంగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దీనిపై స్పందిస్తూ, "వైభవ్ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడు. అయితే ప్రస్తుతం జట్టులో ఉన్న ఆటగాళ్లు నిలకడగా రాణిస్తున్నారు. వారిపైనే విశ్వాసం ఉంచుతున్నాం. సరైన సమయంలో వైభవ్‌కు కూడా అవకాశం తప్పకుండా వస్తుంది" అని స్పష్టం చేశాడు. భారత్ టాప్ ఆర్డర్‌లో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ వంటి అనుభవజ్ఞులు ఉండటంతో వారిలో ఒకరిని తప్పించడం సులభమైన నిర్ణయం కాదని జట్టు వర్గాలు భావిస్తున్నాయి. బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇప్పటికే పరుగులు చేస్తున్న ఆటగాళ్లను పక్కన పెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వడం న్యాయం కాదని చెప్పాడు. ప్రతిభ ఉన్న వైభవ్‌కు భవిష్యత్తులో తగిన అవకాశాలు తప్పకుండా వస్తాయని జట్టు యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీ యువ ఆటగాళ్లకు అవకాశాల కోసం మరింత నిరీక్షణ తప్పదని ఈ నిర్ణయం స్పష్టం చేసింది.

### అవకాశం వస్తుందని అయ్యర్ హామీ

# మా ఇంటి బంగారం కోసం సమంతను ఒప్పించా: రాజ్

టటిలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిచిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుక"పోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షక"లు, విమర్శక"ల నుంచి అద్భుతమైన స్పందనను అందుక"ుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాటి టటిపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేటి చేసేందుక" హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీటిలో నిర్మాత, దర్శక"డు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుక"న్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. మేము ఎన్నో హిందీ ప్రాజెక"్టలు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన', 'స్త్రీ' వంటి ప్రాజెక"్టలు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాక" గుండెక" చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షక"లు చూపించిన ప్రేమ, ఆదరణ నాక" జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుక"న్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కLడా వెల్లడించారు. ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలక" దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుక"ుంది. అయితే కనీసం ఈ ఒక్క సినిమా అయినా చేయాలని నేనే బలవంతం చేసి ఒప్పించాను అని రాజ్ వెల్లడించారు.



# మరో మూడు నెలల్లో వారణాసి పూర్తి

మహేశ్ బాబు, ఎస్. ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాక" సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శక"డు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'ఆన్నీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ డియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుక"న్నారు. సినిమాక" ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాటట్లారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్" అలవాటు పద్ధాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు. దీనికోసం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆ తర్వాత పని చాలా సులభంగా సాగిపోయిందని జక్కన్న చెప్పుకొచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.

# దీవానా సినిమా సూపర్బ్ అన్న శ్రీవిష్ణు

## నేడు ఒకటి కొంటే రెండు టిక్కెట్ల ఆఫర్

టటిలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన చిన్న చిత్రం 'దీవాన' పాజిటివ్ టటిక్‌తో దూసుక"పోతోంది. ఈ సినిమా సక్సెస్ సాధించిన నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'థ్యాంక్యూ మీటి' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టటిలీవుడ్ హీరో శ్రీవిష్ణు ప్రేక్షక"లక" ఒక బంపర్ ఆఫర్ ప్రకటిచి సర్‌ప్రైజ్ చేశారు. 'దీవాన' సినిమా తనక" విపరీతంగా నచ్చేసిందని పేర్కొన్న శ్రీవిష్ణు.. ఈ చిత్రాన్ని మరింత మంది ప్రేక్షక"లక" చేరువ చేసేందుక" ఒక క్రేజీ అనౌన్స్‌మెంటి చేశారు. శనివారం ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టికెట్లక" గానూ ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్‌ను వర్తింపజేస్తున్నట్లు ప్రకటిచారు. ఈ వినూత్న ఆఫర్ వల్ల సినిమాక" మౌత్ పబ్లిసిటీ మరింత పెరిగి, థియేటర్లలో లాంగ్ రన్ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు సినిమాపై తనక"న్న ఫీలింగ్స్‌ను పంచుక"ుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాతో 'సింగిల' చిత్రాన్ని నిర్మించిన లేడీ ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి కోరడంతో నిన్న ఈ సినిమా ఫస్ట్ హాఫ్ చూశాను. అయితే ఇంటర్వెల్‌లో వచ్చిన టిోప్‌స్టకి నాక" ఒక్కసారిగా చిప్ ఎగిరిపోయింది. దాంతో మిగతా పనులన్నీ పక్కన పెట్టేసి మరీ సెకండ్ హాఫ్ కLడా పూర్తిగా చూశాను' అని శ్రీవిష్ణు నవ్వుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శక"డి ప్రతిభను, నటీనటుల నటనను శ్రీవిష్ణు మనస్ఫూర్తిగా అభినందించారు. దర్శక"డికి ఎంత టటిలెంటి ఉందో, దానికి తగ్గట్టుగానే అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్ట్‌లు దొరకడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందని కొనియాడారు.

# రణబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

### సోషల్ డియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత

టటిలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షక"ల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటిగ్క" సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చక" దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుక"నేందుక" వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కLడా స్పందించారు. షూటిగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనక" ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శక"డు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక"ుతున్న ఈ సినిమాక" ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షక"ల ముందుక" తీసుక"రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072. Editor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com